## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:328 | మంగళవారం జూన్ 30, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం



●ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేందకరన మోడీ

భారత్-సీషెల్స్ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధానికి అద్దం పట్టేలా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుగుతోంది. మూడు రోజుల అధికారిక పర్యటనలో

భాగంగా సీషెల్స్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ జాతీయ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం భారత ఆర్మీ, నౌకాదళ దళాలు కవాతు నిర్వహించగా.. వారికి గౌరవ సూచకంగా ప్రధాని మోదీ లేచి నిలబడటం కార్యక్రమానికి విశేషంగా నిలిచింది. రాజధాని విక్టోరియాలో నిర్వహించిన గో÷-డలెన్ జూబ్లీ పరేడ్‌లో భారత ఆర్మీకి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు, భారత నౌకాదళానికి చెందిన సిబ్బంది కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అస్సాం రెజిమెంట్ జవాన్లు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన్' ఆలపిస్తూ మార్చ్ చేయడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ ఇక్షాక్ సర్వే నౌకలూ పాల్గొన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతున్న సంకేతాలు స్పష్టం అయ్యాయి. ఈ సందర్భంగా భారత నౌకాదళం స్పందించింది. సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవాల్లో ఐఎన్ఎస్ తార్కష్, ఐఎన్ఎస్ ఇక్షాక్ నౌకలు, భారత నౌకాదళ బ్యాండ్, మార్చింగ్ కంటింజెంట్ పాల్గొన్నాయని తెలిపింది. ఇది భారత్-సీషెల్స్ సముద్ర సహకారానికి ప్రతీకని పేర్కొంది. మరోవైపు, ఈ వేడుకల అనంతరం ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో స్పందించారు. ఈ సందర్భంగా సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఆతిథ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'అస్సాం రెజిమెంట్, భారత నౌకాదళ దళాలు సీషెల్స్ జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న చిరస్థాయి స్నేహానికి మరో నిదర్శనం' అని ప్రధాని పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరిజన్' లభించింది. దీనిని ఆ దేశ ప్రధాని ప్యాట్రిక్ హెర్మినీ.. భారత ప్రధానికి అందజేశారు.

## సిఎం రేవంత్‌తో రాజు కొండా భేటీ

సమాచార పౌరసంబంధాలశాఖలో క్రియేటివ్ డైరెక్టర్ గా నియమితులైన రాజు కొండా సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుఛ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం సమాచారశాఖలో ఆయన సేవలను వినియోగించుకునేందుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మూడేళ్ల పాటు ప్రభుత్వానికి సేవలు అందించనున్నారు. తన నియామకానికి సహకరించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## తక్షణమే శస్త్రచికిత్స అవసరం.. పవన్‌కు తెలిపిన వైద్యులు



2లో

## 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

### ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు సంబంధించి ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ప్రకటించారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్‌కు, భారత స్వాతంత్ర్య శతవార్షికోత్సవం జరిగే 2047 నాటికి 3 ట్రిలియన్‌కు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఒక జాతీయ ఆంగ్ల పత్రిక వీడియో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తెలంగాణ ప్రస్తుతం దేశ జీడీపీలో దాదాపు 5శాతం వాటాను అందిస్తోందని,

2లో..

## షైనింగ్ స్టార్లే మా బ్రాండ్ అంబాసిడర్లు: మంత్రి నారా లోకేశ్



అమరావతి: విద్యార్థి కోణం నుంచే విద్యాశాఖలో సంస్కరణలు చేపట్టామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లకు రికమండేషన్ అడిగే రోజులు వచ్చాయని చెప్పారు. 55 మంది షైనింగ్ స్టార్లకు రూ.30 వేలు చొప్పున నగదు ప్రోత్సాహం, 61 మంది ఇంటర్ షైనింగ్ స్టార్లకు ల్యాప్‌టాప్‌లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షైనింగ్ స్టార్లే తమ బ్రాండ్ అంబాసిడర్లని వ్యాఖ్యానించారు. పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నారు. దేశం మొత్తం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ గురించే మాట్లాడాలని ఆకాంక్షించారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.

## ప్రభుత్వ సేవలు మరింత సులభతరం

- ●మనమిత్ర ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- ●ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ●నెట్‌వర్క్ సమస్యల తక్షణ పరిష్కారానికి ఆదేశం
- ●క్షేత్రస్థాయి పర్యటనలకు సర్క్యులర్ జారీ
- ●ఏఐ టెక్నాలజీ వినియోగంపై అధికారుల వివరణ




**అమరావతి, జూన్ 29 :**
ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ప్రజలతో నిత్యం సంబంధాలున్న విభాగాల్లో సేవలు పొందడం సులభతరం చేయాలని సూచించారు. ముందుగా 11 రకాల సేవల్లో ప్రక్రియలను కుదిస్తున్నామని అధికారులు తెలిపారు. మనమిత్ర వాట్సాప్‌లో, వాయిస్ మెసేజ్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరించేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు.

**నెట్‌వర్క్ సమస్యల పరిష్కారం**

రాష్ట్రంలో 3 వేల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్య ఉందని, మూడు నెలల్లో దీనిని పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. నవచేతన పేరుతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ చేపట్టిన ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ విధానంపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 33,949 మంది పిల్లలను స్క్రీన్ చేశామని, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేవారితో పాటు ఇళ్లకు వెళ్లి స్క్రీనింగ్ చేపడుతున్నామని అధికారులు తెలిపారు.

2లో

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ●వ్యవసాయ రంగానికి పునర్వైభవం తీసుకురావడమే ధ్యేయం
- ●గుంటూరులో ఏరువాక పౌర్ణమి వేడుకల ప్రారంభం
- ●ప్రత్యేక యాప్ ద్వారా పారదర్శకంగా ఎరువుల పంపిణీ
- ●రైతుల ఆదాయం పెంచేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు
- ●గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వ్యవసాయ రంగం నష్టం



**గుంటూరు, జూన్ 29 :**
రైతుకు భరోసా కల్పించి, వ్యవసాయ రంగానికి పునర్వైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం గుంటూరు లాంఫాంలోని ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

2లో..

## తెలంగాణలో ఏరువాక వేడుకలు ఆరంభం

### --నాగలి పట్టి దుక్కిదున్నిన మంత్రి పొన్నం

### --వరుణుడు కరుణించాలనే వేడుకోలు



# సంపాదకీయం

## కవి ఎవరి వాడు?

ఒక కవి ఏ ప్రాంతానికి చెందినవాడనే ప్రశ్న తెలుగు సాహిత్య చరిత్రలో కొత్తది కాదు. బమ్మెర పోతన తెలంగాణవాడా కాదా? పాల్కురికి సోమన స్థానికత ఏంటి? వేములవాడ భీమకవి ఎక్కడివాడు? ఇలాంటి ప్రశ్నలు కేవలం చారిత్రక సందేహాలుగా మాత్రమే కనిపించవచ్చు. కానీ వాటి వెనుక ఉన్న మీమాంస మరింత విస్తృతమైంది. ఒక కవిని ఒక ప్రాంతానికి చెందినవాడిగా నిర్ణయించడానికి అసలు ఏ ప్రమాణాన్ని స్వీకరించాలి?

సాధారణంగా జన్మస్థలం, నివాసం, భాష, వంశపారంపర్యం వంటి అంశాలను ఆధారంగా తీసుకుంటారు. అయితే ఈ ప్రమాణాలన్నీ ఎప్పుడూ ఒకే సమాధానాన్ని ఇవ్వవు. ఒక సందర్భంలో జన్మస్థలం ముఖ్యం అనిపిస్తే, మరో సందర్భంలో భాష ప్రాధాన్యం పొందుతుంది, ఇంకొకచోట సాహిత్యమే ప్రధాన ఆధారమవుతుంది. అందుకే కవి స్థానికత అనేది కేవలం సమాచారానికి సంబంధించిన అంశం కాదు. అది సాహిత్య చరిత్రను మనం ఎలా అర్థం చేసుకుంటున్నామన్న ప్రశ్నకి సంబంధించిన అంశం కూడా.

కవులను సాహిత్య చరిత్రలు సహజంగానే ప్రాంతాల వారీగా విభజిస్తాయి. తెలంగాణ కవులు, ఆంధ్ర కవులు, రాయలసీమ కవులు అని వర్గీకరణలు చేస్తాయి. ఇది కొన్ని సందర్భాల్లో అవసరమే. ఎందుకంటే ఒక ప్రాంతపు సాంస్కృతిక చరిత్రను అర్థం చేసుకోవడానికి అక్కడి సాహిత్య సంపదను గుర్తించడం ముఖ్యం. అయితే ఈ అంశం ఇక్కడితో ఐపోలేదు. ఒక కవిని ఒక ప్రాంతానికి చేర్చడం అంటే కేవలం అతని వివరాలను నమోదు చేయడం కాదు. ఒక ప్రాంత చరిత్రలో అతనికి స్థానం కల్పించడం కూడా.

అందువల్ల 'కవి ఎవరి వాడు?' అనే ప్రశ్నకు సమాధానం చెప్పే ముందు, ఆ ప్రశ్న ఎందుకు పుడుతోందో పరిశీలించాలి. ఎందుకంటే స్థానికత అనేది స్థిరంగా ఉండే వస్తువు కాదు. అది చరిత్ర, భాష, జ్ఞాపకం, సామాజిక అనుభవం, సాంస్కృతిక అనుబంధం వంటి అనేక అంశాల కలయిక.

'కవుల పుట్టుక, ఏరుల పుట్టుక ఎక్కడ జరుగుతుందో చెప్పలేం' అని ఒక నానుడి. ఇది కేవలం కవితాత్మకమైన వాక్యం అనుకుంటే దాని పరిమితి అంతే. కానీ ఈ పోలికను కొనసాగిస్తే అర్థం మరింత విస్తరిస్తుంది. ఒక నది ఎక్కడ పుట్టిందన్నదే కాదు, అది ఏ నేలల గుండా ప్రవహించిందన్నదీ అంతే ముఖ్యం. కవి విషయంలోనూ అంతే. అతడు ఎక్కడ జన్మించాడన్నది ఒక సమాచారం మాత్రమే. అతని సాహిత్యం ఏ నేలల జీవితంతో ముడిపడి ఉందన్నది కీలకం.

అందుకే ఒక కవి స్థానికతను నిర్ణయించడంలో జన్మస్థలం ఒక్కటే ప్రమాణంగా సరిపోదు. పుట్టుక అనేది వ్యక్తి నిర్ణయం కాదు. కుటుంబ పరిస్థితులు, సామాజిక ఆచారాలు, యాదృచ్ఛిక సందర్భాలు పుట్టుక స్థలాన్ని నిర్ణయిస్తాయి. తెలుగు నాట తొలి ప్రసవం అమ్మమ్మగారింట్లోనే చేసే ఆచారముంది. అలాంటప్పుడు కేవలం జన్మస్థలం ఆధారంగా స్థానికతను ఎలా నిర్ణయిస్తాం.

వేములవాడ భీమకవి విషయంలో ఇలాంటి వివాదాలే ఉన్నాయి. ఆయన ద్రాక్షారామానికి చెందినవాడని ఒక వాదన, వేములవాడ వాడేనని మరో వాదన.

జన్మస్థలం కాకపోతే పోనీ నివాస స్థలాన్ని ప్రమాణంగా తీసుకోవచ్చు అనుకుందామా! కానీ ఆ ప్రమాణం కూడా పూర్తిగా సరైంది కాదు. ఎందుకంటే ఉద్యోగం, విద్య, జీవనావసరాలు మనుషులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకెళ్తాయి. అయితే నివాసం మారినంత మాత్రాన వారివైన వైయక్తిక అనుభవాలు పూర్తిగా అంతర్ధానమైపోవు.

కేశవరెడ్డి ఉదాహరణ ఇక్కడ ప్రస్తావనార్హం. ఆయన జీవితంలో గణనీయమైన భాగం తెలంగాణలో గడిచినప్పటికీ, ఆయన రచనల్లో ప్రధానంగా కనిపించేది రాయలసీమ జీవితమే. శరీరం ఒక చోట

## తెలంగాణలో ఏరువాక వేడుకలు ఆరంభం

మొదటిపేజీ తరువాయి

**జన సముద్రం న్యూస్ కోహెడ, జూన్ 29: ( కోహెడ ప్రసాదరావు)**

తెలంగాణ రైతాంగ సంస్కృతికి ప్రతీక అయిన ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వ్యవసాయ పనుల ఆరంభ వేడుకలు సోమవారం ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం, కూరెళ్ళ లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాగలి పట్టి దుక్కి దున్ని వ్యవసాయ పనుల్ని ఆరంభించారు. అలంకృత ఎద్దుల నాగలి పట్టుకొని ములుకర్ర చేతపట్టుకుని ఆయన ఏరువాక పనులను ఆరంభించడంతో రైతాంగము సంతోషం కనబరిచారు. భూమాతకు ప్రకృతికి నమస్కరించి వ్యవసాయ పనులను ఆరంభించే రోజు జ్యేష్ఠ మాసములోని పౌర్ణమి రోజు అని మంత్రి పేర్కొన్నారు. సోమవారం పౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని అనాదిగా వస్తున్న సంప్రదాయ ఏరువాక పౌర్ణమి వేడుకలను తెలంగాణ రైతాంగము సంప్రదాయబద్ధంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటుందని ఆయన అన్నారు. వరుణుడు కరుణించి ఈ సంవత్సరము పుష్కలమైన వర్షాలు కురిసేలా అనుగ్రహించాలని ఆకాంక్షించారు. ధాన్యాన్ని పండించే రైతు దేశానికి వెన్నెముకలాంటివాడని అలాగే అన్నం పరబ్రహ్మస్వరూపం అన్న వేదోక్తి ప్రకారం రైతు అందరికంటే ముందుస్థానంలో గౌరవస్థానంలో ఉంటాడని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొంటూ, అనేక కార్యక్రమాల్ని అమలు చేస్తుందని చెప్పారు. రుణమాఫీ పంట పెట్టుబడి లాంటివే కాకుండా సబ్సిడీపై విత్తనాలు సకాలంలో యూరియా పంపిణీ వంటి వాటిని ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉంచుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత కాలానుగుణంగా రైతులు వ్యవసాయాధికారుల సూచనలు సలహాల మేరకు వ్యవసాయం సాగు చేయాలని సూచించారు. వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి పంటలకు చీడపీడలు అంటకుండా సమృద్ధిగా పంటలు పండాలని ఆయన భగవంతుడని వేడుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి వెంట మహిళా రైతుల పాల్గొని మంత్రి పొన్నం ప్రభాకర్కు తెలకం దిద్ది పనుల ప్రారంభించేలా సహకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిన్ నిర్మలా జయరాజ్,గ్రామ సర్పంచ్ బండారి లక్ష్మి బాలరాజు, కోహెడ సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శెట్టి సుధాకర్, మాజీ అధ్యక్షుడు మంద ధర్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల బాలకిషన్ శ్రీశైలం, మాజీ సర్పంచ్ గౌరిట్యాల లక్ష్మణ్ వివిధ గ్రామాల నుండి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ వాయిదా

**రైతు భరోసా పంపిణీ తరువాత రైతు ఆశీర్వాద సభ**

**వరుణుడు కూడా కరుణించడం ఆనందదాయకం**

**డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**

ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కూడా కరుణించడాని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భారీ వర్షాల కారణంగా ఈ నెల 30న తలపెట్టిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సభా ప్రాంగణం అంతా బురదమయంగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కారణం వల్ల రైతులకి ప్రజలకి కాంగ్రెస్ కార్యకర్తలకి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశంతోనే సభ నిర్వహణలో మార్పులు చేసినట్లు ఆయన చెప్పుకుచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో తలపెట్టిన రైతు ఆశీర్వాద సభ ప్రాంతాన్ని సోమవారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పరిశీలన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించాలని భావించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో ఇక్కడ సభ నిర్వహించడం అందరికీ ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. తొలిరోజు ప్రారంభ సభగా అనుకున్న ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తి అయిన తర్వాత మరింత ఉత్సాహంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తరువాత వాతావరణ శాఖ నివేదికలను అనుసరించి ముఖ్యమంత్రి, కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. సభ నిర్వహణ తేదీలపై ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే వాతావరణ శాఖ నుంచి వారం రోజుల ముందస్తు అంచనాలను తీసుకుంటుందని ఆయన అన్నారు. జులై నెల 3, 4 తేదీల వరకు వర్షాలు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు మరో వారం రోజుల వాతావరణ సమాచారాన్ని సేకరించాలని ఆదేశించాం. వాతావరణ పరిస్థితిని బట్టి ఈ సభను వచ్చే 6, 7 లేదా 8వ తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తెపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయిలతో పాటు జిల్లాలోని శాసనసభ్యులంతా సమన్వయంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న మిగతా ఎమ్మెల్యేలు, ప్రజలు, రైతాంగ సోదరులు ఈ సభకు తరలిరావడానికి భారీ ఉత్సాహాన్ని చూపిస్తున్నారని, ప్రజలు ఊహించని రీతిలో ఈ సభ అత్యంత విజయవంతం కాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ సేవలు మరింత సులభతరం

మొదటిపేజీ తరువాయి

**క్షేత్రస్థాయి పర్యటనలు**

సీఎం సూచనల మేరకు క్షేత్రస్థాయి పర్యటనల కోసం సర్క్యులర్ జారీ చేశామని అధికారులు తెలిపారు. నెలలో సెక్రటరీలు 3 రోజులు, హెచ్ఓడీలు 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని వివరించారు. సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ పరిష్కారాలు చూపాలని సీఎం ఆదేశించారు. పీజీఆర్ఎస్ విధానం మరింత మెరుగ్గా పనిచేసేలా స్టాండర్ట్ ఆపరేటివ్ ప్రోసీజర్స్ జారీ చేసినట్లు తెలిపారు.

**టెక్నాలజీ వినియోగం**

సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ, ప్రతినిధులతో కలిసి సీఎం ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించారు. ఆర్టీజీఎస్ పనితీరును, ఏఐ సహా వివిధ టెక్నాలజీలను పరిపాలనలో ఏ విధంగా వినియోగిస్తున్నామనే అంశాన్ని ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ సీఐఐ ప్రతినిధులకు వివరించారు. సీఐఐ గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి



2047 నాటికి ఈ వాటాను 10కి రెట్టింపు చేయాలని భావిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ లక్ష్య సాధనకు పాలన, పరిశ్రమలు, అట్టడుగు స్థాయి ఆర్థిక కార్యకలాపాలలో నూతన సాంకేతికతలను ప్రవేశపెట్టడం కీలకమని ఆయన పేర్కొన్నారు ? ఇందులో రాష్ట్రంలోని 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలు కూడా భాగమని, వీరికి ఈ ఏడాదే రూ. 21,000 కోట్ల రుణాలు అందించామని, ఎన్‌పీఏలు దాదాపు సున్నా స్థాయిలో ఉన్నాయని తెలిపారు. పెట్టుబడిదారుల విశ్వాసానికి రెండు ప్రధాన అంశాలు కారణమని శ్రీధర్ బాబు అన్నారు. రాజకీయ పార్టీలు మారినా కొనసాగుతున్న విధాన స్థిరత్వం, సులభతర వాణిజ్య నిర్వాహణ పెట్టుబడిదారులకు భరోసానిస్తున్నాయని చెప్పారు. ÷ూఎఖం÷ూ సింగిల్ విండో వ్యవస్థ ద్వారా అనుమతులు 21 రోజుల్లోనే మంజూరవుతున్నాయని, ఇప్పుడు సాంకేతికత సహాయంతో మరింత పారదర్శకత, పెండింగ్ అనుమతుల రియల్-టైమ్ ట్రాకింగ్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. 1950-70వ దశకాలలో స్థాపించిన సంస్థల ఆధారంగా అభివృద్ధి చెందిన తెలంగాణ రక్షణ, ఏరోస్పేస్ రంగం ఇప్పుడు ఐటీ, ఫార్మా ఎగుమతులను మించిపోయిందని మంత్రి ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్, రాబోయే రీజినల్ రింగ్ రోడ్, వరంగల్, ఆదిలాబాద్ లలో నిర్మిస్తున్న కొత్త విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా జిల్లా కేంద్రాలకు హైదరాబాద్ స్థాయి కనెక్టివిటీని విస్తరించనున్నట్లు తెలిపారు. 30,000 ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నెట్-జీరో, కాలుష్య రహిత నగరంగా అభివృద్ధి చేయనున్నారు. ఇందులో 200 ఎకరాల్లో ఏఐ సిటీ, గ్రీన్ ఫార్మా యూనిట్లు, అన్ని తరగతుల వారికి నివాస ప్రాంతాలు, దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో మొదటి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఉంటాయి. వచ్చే ఐదేళ్ల కోసం రూ. 600 కోట్లు కేటాయించినట్లు, ప్రతి జిల్లాలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. భూమి కొనుగోలు చేయకుండా లీజుకు తీసుకునే విధానాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇది కరోనా మహమ్మారి సమయంలో దెబ్బతిన్న వారికి పెట్టుబడి సమస్యలను తగ్గిస్తుందని పేర్కొన్నారు. కొత్త పార్క్ స్థలంలో నాలుగో వంతు మహిళా పారిశ్రామికవేత్తలకు కేటాయించనున్నారు. అలాగే, ఆర్థిక సహాయం పొందడంలో, సాంకేతికతను (అందుకోవడంలో ఇబ్బందులు పడుతున్న వారికి సహాయం చేసేందుకు 'ఇండస్ట్రీ హెల్త్ క్లినిక్'ను ప్రభుత్వం ప్రారంభించింది. తమ ప్రభుత్వం 'నియంత్రణాధికారిగా కాకుండా సహాయకారిగా' వ్యవహరిస్తుందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. అత్యున్నత శ్రేణి మౌలిక సదుపాయాలు, డిజిటల్ సన్నద్ధత, విధాన స్థిరత్వాలు అంతర్జాతీయ పెట్టుబడిదారుల దృష్టిలో తెలంగాణను విభిన్నంగా నిలబెడుతుందని ఆయన అన్నారు.

## అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**కార్మికులు, యంత్రాల లభ్యత**

ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5,140కి పైగా భారీ యంత్రాలు నిర్మాణ పనుల్లో నిమగ్నమైనట్లు మంత్రి పొంగూరు నారాయణ సీఎంకు వివరించారు. నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకమూ లేకుండా కొండవీటి వాగు, పాలవాగు ప్రవాహాలు సజావుగా సాగేందుకు వీలుగా వాటిని వెడల్పు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ నగరంగా నిర్మిస్తున్న అమరావతి నిర్మాణంలో పనిచేసామన్న బ్రాండ్‌ను కాంట్రాక్టర్లు సంపాదించేలా పనులు చేపట్టాలని సీఎం సూచించారు.

**రాజధానిపై అడ్డంకులు**

కొందరు వ్యక్తులు కావాలని లిటిగెంట్లుగా మారి రాజధాని పనులను అడ్డుకోవాలని చూస్తున్నారని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల నివాసాలు, రహదారులు, మౌలిక సదుపాయాలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణాలపై పలు సూచనలు చేశారు. గత పాలకులు ఐదేళ్ల పాటు రాజధాని నిర్మాణాన్ని ఆపేశారని విమర్శించారు.

**గాడిలో పడ్డ ప్రాజెక్టు**

గడిచిన రెండేళ్లుగా అమరావతి నిర్మాణాన్ని మళ్లీ గాడిలో పెట్టామని సీఎం వివరించారు. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా నిర్మాణం చేస్తున్న అమరావతిలో భాగస్వాములమయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టు సంస్థలు పనిచేయాలని సూచించారు. పనులు పూర్తి అయ్యాక రాజధాని నిర్మాణాల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని తెలిపారు.

**నాణ్యతకు ప్రాధాన్యం**

నిర్మాణ పనుల వేగంతో పాటు నాణ్యత పై కూడా ఎక్కడా రాజీ లేకుండా చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ భవనాలు ఐకానిక్ నిర్మాణాలుగా ఉండాలని పేర్కొన్నారు. అమరావతికి పేరు తెచ్చేలా ఈ భవనాలను నిర్మించాలన్నారు. రాజధాని నిర్మాణంలో చిన్న ఇబ్బందులు కూడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

**సమీక్షల నిర్వహణ**

ప్రతీ రెండు నెలలకు ఒకసారి నిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. ఎల్ అండ్ టీ, షాపూర్ జీ పల్లోంజి, మెగా ఇంజినీరింగ్, ఎన్సీసీ, బీఎస్ఆర్, కేఎంవీ సహా వేర్వేరు కాంట్రాక్టు సంస్థలు చేపట్టిన పనులకు సంబంధించిన అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా సంస్థల ప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షకు మంత్రి పొంగూరు నారాయణ, సీఆర్డీఏ అధికారులు, వివిధ కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో 66 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారని, అందుకే ఈ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.సాంకేతిక సాగు విధానాలు

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టామని, 20 రోజుల్లోనే 15 లక్షలకు పైగా ఎరువుల బస్తాలను పంపిణీ చేశామని వివరించారు. దీనివల్ల 3 లక్షల మందికి పైగా కౌలు రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. రైతులు మట్టి పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులు వాడాలని సూచించారు.

**పంటల మార్పిడి అవసరం**

రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా మార్కెట్ డిమాండ్, శాస్త్రవేత్తల సూచనల ప్రకారం ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని మంత్రి కోరారు. ఉద్యానవన పంటలతో ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్జీనియా పొగాకు కొనుగోలుపై కంపెనీలతో మాట్లాడి రైతులకు నష్టం లేకుండా మద్దతు ధర లభించేలా చూస్తామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నామని గుర్తుచేశారు.

**అధికారుల భాగస్వామ్యం**

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో దెబ్బతిన్న వ్యవసాయ రంగాన్ని రెండేళ్లలోనే గాడిలో పెట్టామని మంత్రి విమర్శించారు. విలువ ఆధారిత పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, బూర్ల రామాంజనేయులు, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, వర్సిటీ వీసీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావుకు మెంటల్ బ్యాలెన్స్ తప్పింది



బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్న తీరుచూస్తుంటే ఆయనకు మెంటల్ బ్యాలెన్స్ తప్పిందనే అనుమానం కలుగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేయాలన్న హరీష్ రావు వ్యాఖ్యలపై పై విధంగా స్పందించారు.

తెలంగాణ ప్రజానీకం మాకు ఐదేళ్లకు అధికారమిచ్చారు. రెండున్నరేళ్లకే ఎందుకు అసెంబ్లీని రద్దు చేస్తాం. ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. గడచిన రెండున్నర సంవత్సరాలలో జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ ప్రజల తీర్పు ఏవిధంగా ఉందో హరీష్‌రావుకు తెలుసు. ఇప్పుడు కొత్తగా వచ్చే తీర్పు ఏముంది? రెండుకాళ్లు లేనివాడు చూసుకుందాం రా.. అని సవాలు విసిరినట్లే బిఆర్ఎస్ నాయకుల సవాళ్లు ఉంటున్నాయన్నారు. ఈ ప్రభుత్వం చేసే మంచిపనులను జీర్ణించుకోలేక భవిష్యత్తులో అధికారం దక్కదనే ఆవేశం, ఆక్రోశంతో కేటీఆర్ ఉక్రోషాన్ని వెళ్లగక్కుతున్నారు. నా నియోజకవర్గం పాలేరులో కేటీఆర్ విమర్శలు ఇదే కోవలోకి వస్తాయి. బిఆర్ఎస్ నాయకులు చేసే చిల్లర విమర్శలకు ప్రతిసారీ స్పందించను. ఎప్పుడో ఒకసారి కచ్చితంగా కర్ర కాల్చి వాత పెడతా. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తేనే బాంబులు పేలినట్టుకాదు. ప్రజలు ఛీ కొట్టినా బాంబులు పడ్డట్టే. ఏ వ్యక్తిమీదా వ్యక్తిగత కక్షపూరితమైన చర్యలు తీసుకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. తప్పుచేసిన వాళ్ళను జైలులో వేస్తేనే శిక్షించినట్లు కాదు. ప్రతి ఎన్నికల్లో వాళ్లను ఓడించి ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారు. తమిళనాడు లాంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో తీసుకురాం.

అధికారంలోకి వస్తామని బిజేపీ పగటికలలు కంటోంది. ఆశ ఉండడంలో తప్పులేదు కానీ ఆ పార్టీ అత్యాశకు పోతోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కనీసం డిపాజిట్ రాని పార్టీ అధికారం గురించి ఆశ పడుతోంది. బిజేపీ, బిఆర్ఎస్ ఒకే తాను ముక్కలు. కాళేశ్వరం అవినీతి, ధర్మల్ పవర్ ఎ÷-లాంట్ అక్రమాలపై సిబిఐ విచారణ చేయాలని అడిగితే బిజేపీ ఇప్పటివరకు స్పందించలేదు. ఈ సారి రైతు భరోసా నిధులను అనుకున్నదానికంటే రెండు మూడు రోజుల ముందే వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో జమచేస్తాం. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటివరకు 18 నియోజకవర్గాలలో 23 స్థలాలను గుర్తించడం జరిగిందన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. భూముల ధరల సవరణలు ఎక్కడైనా పొరపాటుగా ఎక్కువ ధర నిర్ణయిస్తే సరిచేయడానికి సిద్దంగా ఉన్నాం. తాండూరులో ఇదే విధంగా జరిగితే సరిదిద్దడం జరిగింది. అని మంత్రి పొంగులేటి అన్నారు.

## తక్షణమే శస్త్రచికిత్స అవసరం.. పవన్‌కు తెలిపిన వైద్యులు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ముంబయిలో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. గత కొంతకాలంగా భుజాలకి సంబంధించిన రొటేటర్ కఫ్ గాయం, రెండు భుజాలకి చెందిన కండరాలు పూర్తిగా చిట్లడంతో ఆయన ఇబ్బందిపడుతున్నారు. దీంతో వైద్య పరీక్షల నిమిత్తం ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రికి పవన్ వెళ్లారు.

పవన్‌ను పరీక్షించిన వైద్యులు.. రెండు కండరాల్లో గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు నిర్ధరించారు. దీనికి తక్షణమే శస్త్రచికిత్స అవసరమని సూచించారు. అధికారిక కార్యక్రమాలు ముగించుకుని మళ్లీ వస్తానని వైద్యులకు పవన్ తెలిపారు. డిప్యూటీ సీఎం వెంట ఆయన సతీమణి అన్నా కొణిదెల ఉన్నారు.

# ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలి.

- ఫిర్యాదుదరులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలి.
- ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్.

**మహబూబాబాద్ జిల్లా. ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 29**





మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్.,తొర్రూరు డీఎస్పీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లకు సంబంధించిన కేసు డైరీలు, విచారణలో ఉన్న పెండింగ్ కేసులు, పోక్సో కేసులు, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తు పురోగతి, సీసీటీఎన్ఎస్ లో కేసుల ఆన్‌లైన్ నమోదు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దర్యాప్తులో నాణ్యతను పెంచుతూ, పెండింగ్ కేసులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
అనంతరం సీఐలు, ఎస్ఐలతో సమావేశమై ప్రజలతో నిరంతరం మమేకమై స్థానిక సమాచారాన్ని సేకరించాలని, నేరాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి పోలీసు అధికారి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.
తదుపరి ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్. చింతలపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్థులతో మమేకమైయ్యారు ఈ సందర్భంగా వారికీ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.అవగాహన కల్పిస్తూ, గుర్తు తెలియని ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. గ్రామంలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని కోరారు.అదేవిధంగా రాత్రి వేళల్లో దొంగతనాల నివారణకు గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అత్యవసర సమాచారం, అనుమానాస్పద సంఘటనలు, భద్రతా హెచ్చరికలను వెంటనే పరస్పరం పంచుకునేందుకు గ్రామ స్థాయిలో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, పోలీసులు,ప్రజల సమన్వయంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్. పేర్కొన్నారు.

# ఓటరు జాబితాపై ప్రజల్లో అపోహలు తొలగించాలి -- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు

**జన సముద్రం ప్రతినిధి29 గంగాధర్**



నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట మండలంలో నిర్వహించిన టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) అవగాహన సదస్సుకు హాజరైన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్లు తొలగించేలా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, ఓటర్లలో ఎలాంటి అపోహలు తలెత్తకుండా చూడాలని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో బీఎల్ఏలు చురుకుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, సవరణ ప్రక్రియను విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నాయకులు వినయ్ రెడ్డి, తాహెర్ బిన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

- ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి
- చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు

**వెల్దండ,జూన్,30 (జనసముద్రం న్యూస్)**



పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని చేర్యాకర్ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు పిలుపునిచ్చారు.సోమవారం వెల్దండ మండల పరిధిలోని చేర్యాకర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలియో నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోలియో వ్యాక్సినేషన్ కీలక పాత్ర పోషిస్తుందని,దేశాన్ని పూర్తిస్థాయి పోలియో రహిత దేశంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలను తప్పకుండా సమీప పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు, వార్డు మెంబర్ రమేష్, మీసాల రాజు, కేశమోని జంగయ్య, అల్లే సందీప్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్, అంగన్వాడి టీచర్స్, తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాపై అప్రమత్తత అవసరం

- చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు

**వెల్దండ,జూన్,30(జనసముద్రం న్యూస్)**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదై ఉండేలా చూసుకోవాలని చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు అన్నారు, చేర్యాకర్ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఓటరు జాబితా సవరణ ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిచేసుకోవడం, కొత్తగా అర్హత పొందిన వారు తమ పేర్లు నమోదు చేసుకోవడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, వివరాల్లో మార్పులు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.వార్డు మెంబర్లు బూత్ స్థాయిలో ప్రజలకు సహకరిస్తూ ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు అధికారులకు అవసరమైన వివరాలు అందించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు,వార్డు మెంబర్ పురుగుల రమేష్, కుమారస్వామి,జిపిఓ ఆంజనేయులు, బుజ్జయ్య, జంగయ్య, కొండలు, రామకృష్ణ, సందీప్, జంగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# పల్స్ పోలియో ఇంటింటి సర్వే విజయవంతం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 29:**





మహబూబాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఇంటింటి సర్వే విజయవంతంగా కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 938 బృందాలు ఇంటింటికీ వెళ్లి 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి, పోలియో చుక్కలు వేయని పిల్లలకు టీకా అందించాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 2,456 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్ కంబాలపల్లి గ్రామంలో స్వయంగా ఇంటింటి సర్వేను పరిశీలించారు. ప్రతి ఇంటికి వెళ్లి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు అందాయా లేదా అని ధృవీకరించి, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా పోలియో చుక్కలు వేయాలని ఫీల్డ్ సిబ్బందికి సూచించారు. దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించాలంటే ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శివకుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ. పురుషోత్తం, ఎంపీహెచ్ఈఓ కె.ఎల్.ఎన్. స్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ వి. శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ పి. లింగారెడ్డి, అనిల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
జిల్లాలోని తల్లిదండ్రులు తమ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించి, పోలియో రహిత భారతదేశ పరిరక్షణకు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది.

# హెల్త్ అవేర్‌నెస్ వాక్ ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచుతుంది

**వైద్యులు డి.ఆర్. పట్నాయక్**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**




ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించే హెల్త్ అవేర్‌నెస్ వాక్‌లు ఎంతో ఉపయోగకరమని వైద్యులు డి.ఆర్. పట్నాయక్ అన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో ఆర్ఎక్స్‌పర్ట్ సూపర్ స్పెషాలిటీ డిజిటల్ క్లినిక్స్ ఆధ్వర్యంలో హెల్త్ అవేర్‌నెస్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధుల నివారణ, ఆరోగ్యకర జీవనశైలి, ముందస్తు వైద్య పరీక్షల అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమనగల్లు బస్టాండ్ ఎదురుగా శ్రీనివాస్ రెడ్డి సందులోని మహాలక్ష్మి ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ఆర్ఎక్స్‌పర్ట్ డిజిటల్ ఈ-క్లినిక్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన వైద్యుల సేవలను స్థానిక ప్రజలు పొందే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎక్స్‌పర్ట్ టెలీమెడిసిన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో నమోదైన, జాతీయ స్థాయిలో అవార్డు పొందిన డిజిటల్ ఆరోగ్య సేవా వేదిక అని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీజీ, డి.ఆర్. పట్నాయక్, సి.హెచ్.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ర్ కార్యక్రమం పర్యవేక్షించిన : ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పోలింగ్ బూత్ నంబర్లు 197, 198.199 లో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సార్. కార్యక్రమాన్ని బిఎల్ఎ సూపర్వేజర్ మేడిగడ్డ ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ, మ్యాపింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్య వేక్షిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని విజయ్ రాథోడ్ కోరారు.ఈ కార్యక్రమంలో బిఎల్వో సరోజ. జయ బిఎల్ఎ.హారిలాల్ పాల్గొన్నారు

# ఎస్ ఐ ఆర్ పై అవగాహన సమావేశం నిర్వహించిన మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 30**



కూకట్పల్లి కేపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు తో ఎస్.ఐ.ఆర్ పై సమావేశం నిర్వహించారు.. ఇందులో ప్రధానంగా అధికారులు మన ఇంటికి వచ్చినప్పుడు వారికి సరైన రీతిలో సమాధానం చెప్పి మన ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ..అలాగే ఏమైనా సందేహాలు ఉంటే ప్రజలకు నివృత్తి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని.. దీనికి తగిన విధంగా అధికారులు వచ్చినప్పుడు పూర్తిస్థాయిలో వారి వద్ద నుంచి వివరాలు అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అలాగే మనం అందుబాటులో లేనప్పుడు మన ఓటును తొలగించే పరిస్థితి కూడా ఏర్పడుతుందని అందుకనే అప్రమత్తంగా ఉండి ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పాతూరి గోపి, రాజేష్, సాయి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, హనుమంత రావు, సాంబశివ రావు, గఫూర్, జి ఎల్ ఎన్ రెడ్డి, హనుమంత రావు, గంగూరి శ్రీనివాస రావు, భారతి, లత, హేమ, సుబ్బలక్ష్మీ, పద్మ, లీల, బిఆర్ఎస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా





**రాజన్నపేట గ్రామ ఉప సర్పంచ్ ఉడుగుల యాదగిరి**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 29:**

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా రాజన్నపేట గ్రామ ఉప సర్పంచ్ ఉడుగుల యాదగిరి నూతనంగా నియమితులయ్యారు, భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ని యాదగిరి మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఉడుగుల యాదగిరి ని, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ఎస్సీ మోర్చా సంస్థాగత అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు
ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణారి , అంతర్పుల తిరుపతి , బాల గౌడ్ , ప్రశాంత్ , శ్రీనివాస్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొని నూతన జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీ ఉడుగుల యాదగిరి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంద్ర హిల్స్ లో వీరాంజనేయ స్వామి ఆలయానికి భూమి పూజ చేసిన మాజీ కార్పొరేటర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 30**



కూకట్పల్లి శంషిగూడ డివిజన్ పరిధిలోని ఇందిరా హిల్స్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయము సోమవారం నాడు శంకుస్థాపన కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ ప్రజలందరూ కలిసి మెలసి భక్తి శ్రద్ధలతో ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట్ భాస్కర్, ఇందిరా హిల్స్ కాలనీ అధ్యక్షులు వెంకట్ నాయక్, కాలనీ వాసులు, వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారం తండాలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ..

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, జూన్ 29, మెదక్ జిల్లా**





చిన్న శంకరంపేట మండలం కామారం తండాలో నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి మండల నాయకులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం పూర్ణహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని, సత్సంప్రదాయాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట్ ఆర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, మాజీ జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, స్థానిక సర్పంచ్ మోహన్ నాయక్ శేరిపల్లి సర్పంచ్, గోండ స్వామి, మల్లుపల్లి సర్పంచ్ ఇమ్మడి నరేష్ మాజీ సర్పంచులు పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి దయానంద్ యాదవ్, మంచాల లక్ష్మణ్, బందెల ప్రభాకర్, రాములు నాయక్, మండల నాయకులు ఏమ చంద్రం, రవీందర్ నాయక్, తీగుళ్ల స్వామి, మున్యా నాయక్, పరుశురాం నాయక్, కందరి శ్రీనివాస్, బైండ్ల రాజ్ కుమార్, చాకలి నవీన్, గోపాల్ నాయక్, వినోద్ నాయక్, సురేందర్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా భూములలో ఫ్యూచర్ సిటీ..

- ఫ్యూచర్ సిటీకి ఫ్యూచరే లేదు..
- అభివృద్ధిని గాలికి వదిలేసిన ప్రభుత్వం..
- బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డి..

**మహేశ్వరం, జూన్ 29, జనసముద్రం న్యూస్:**

ఫార్మా సిటీ కి కేటాయించిన భూములలో ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలాడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పి. కార్తీక్ రెడ్డి ఆరోపించారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలోని పిఎస్ వై కన్వెన్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మాసిటీ ఏర్పాటు చేయాలని ఒక సంకల్పంతో ప్రారంభించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దురదృష్ట వశాత్తు బీఆర్ఎస్ ప్రభుత్వం రాకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అదే ఫార్మా భూములలో ఫ్యూచర్ సిటీ ని నిర్మించడం జరుగుతుందని అన్నారు. రెండున్నర సంవత్సరాల నుండి ఫ్యూచర్ సిటీలో ఇప్పటి వరకు ఏం అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతున్న సమయంలో కొంతమంది కోర్టుకు వెళ్లడంతో ప్రభుత్వం



ఫార్మానే కడుతున్నట్లు చెప్పడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ఫ్యూచర్ సిటీకి ఫ్యూచరే లేదని ఆయన ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీలో ఇప్పటివరకు ఏ ఒక్క కంపెనీకి అగ్రిమెంట్ చేయలేదని పేర్కొన్నారు. సీఎం తన నియోజకవర్గమైన కొడంగల్ కు వెళ్లడం లేదు గాని ఫ్యూచర్ సిటీకి ఎన్నోసార్లు వెళుతున్నారని అన్నారు. ఈ ప్రాంతానికి రావలసిన మెడికల్ కాలేజీ నుండి కొడంగల్ కు తీసుకోపోతే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు ఎందుకు మాట్లాడడం లేదని ఆయన ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీలో కలిపేందుకు గ్రామ పంచాయతీ సర్పంచులు తీర్మానం చేయాలని ఎందుకు అడుగుతున్నారని తెలిపారు. కందుకూరు లో ఉన్న సర్పంచులు తీర్మానం చేస్తేనే ఫ్యూచర్ సిటీలో కలిపారా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపితే ఏం లాభమని ఆయన అన్నారు. దీనికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్యూచర్ సిటీ కడుతున్న ప్రభుత్వానికి ఎటువంటి జీవో కాపీ లేదని ఆరోపించారు. ఎవరైనా హెచ్ఎండిఎ లో ఉండేందుకు ఇష్టపడతారా.. లేక ఫ్యూచర్ సిటీలో ఉండేందుకు ఇష్టపడతారా అని తెలిపారు. రేపు ఫ్యూచర్ సిటీలో ఫార్మా కంపెనీలకు భూములను ఇస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షమాపణలు చెప్తారా అని ఆయన ప్రశ్నించారు.

**కేటీఆర్, సబితా ఇంద్ర రెడ్డి నీ విమర్శిస్తే కోరుకునేది లేదు..**

మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్ర రెడ్డిని కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తే సహించేది లేదని సహకార బ్యాంకు వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్ లు మండిపడ్డారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నేతలను చీకొట్టిన వారి బుద్ధి మారడం లేదని మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రచారం తప్ప అభివృద్ధి లేదని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీని పరిశీలిస్తే పిల్లర్లు లేవు.. నిర్మాణాలు లేవని పేపర్లలో టీవీలలో ప్రచారం బాగా చేసుకుంటున్నారని ఆరోపించారు. స్వార్థపూరిత ఆలోచనలు మానుకోవాలని ఫ్యూచర్ సిటీలో కాంగ్రెస్ నాయకులకు ఫ్యూచరే లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాలను అనగ తొక్కాలని చూస్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారాన్ని దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ ఉపసర్పంచ్ జోరల రమేష్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, ఆనందం, నిమ్మగూడెం సుధీర్ గౌడ్, అంబయ్య యాదవ్, దేవులా నాయక్, కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, ఆదిల్ అలీ, సీతారాం నాయక్, ఎంఎ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 29, 2026: మంచిర్యాల**



జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో నెలకొన్న ఎస్.సి., ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్. సి., ఎస్. టి. ల అభివృద్ధి, కేసులు, ఎన్ ఫోర్స్ మెంట్ అమలు అంశాలపై తీసుకుంటున్న చర్యలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎస్.సి., ఎస్.టి. లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఇండ్లు నిర్మించుకోలేని వారికి గుత్తేదారుల సమన్వయంతో ఇల్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు తదితర సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రగతికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, గురుకులాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించాలని, విద్యార్థులకు క్రమశిక్షణ అలవాటు చేయాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అధికారుల చొరవతో ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ ద్వారా కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి, నిషేధిత మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక నిఘా చేపట్టాలని, జిల్లాలో క్రయ విక్రయాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో బెల్ట్ షాపులు అధికమవడంతో యువత పక్కదారి పడుతుందని, నియంత్రించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పారిశుధ్యం, త్రాగునీరు ఇతర ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సంబంధిత జనాభా అధికంగా ఉన్న జిల్లాలోని 7 గ్రామాలకు అదనంగా 20 లక్షల రూపాయల చొప్పున గ్రామపంచాయతీ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. విజిలెన్స్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందని, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను వివరించాలని, సంక్షేమ వసతి గృహాలలో ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులకు

తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. మంచిర్యాల డి.సి.పి. ఏ. భాస్కర్, (ఐ.పీ.ఎస్) మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల నియంత్రణపై ఎస్.సి., ఎస్.టి. లకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాలను గ్రామపంచాయతీలలో నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికి హక్కులపై అవగాహన కలుగుతుందని తెలిపారు. కేసుల పరిష్కారంలో సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సరైన ఆధారాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల నిరోధంపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి రిహాబిటేషన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆబ్కారీ – మద్య నిషేధ శాఖ సమన్వయంతో బెల్ట్ షాపుల నియంత్రణపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ, చిలుక రాజనర్సు, దుర్గం ఎల్లయ్య, పెద్ది రాజన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, గిరిజన అభివృద్ధి, టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్. శాఖల అధికారులు, కలెక్టరేట్ బి విభాగం పర్యవేక్షకులు మధుసూదన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 29, 2026:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన రామటెంకి రాజమల్లు తన తండ్రి నుంచి ఆధీనంలో ఉన్న ఇల్లు, పెరడును కొంతమంది అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంత వాసులు గుడిపేటలోని కేంద్రీయ విద్యాలయంకు వెళ్లే ఆర్.టి.సి. బస్సు సేవలను రామకృష్ణాపూర్ వరకు పొడిగింపు





చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన గొర్రె శ్రీనివాస్ తనకు లొంగిపోయిన మావోయిస్టుల కోటాలో కేటాయించిన స్థలం కబ్జాకు గురైనందున తగు చర్యలు తీసుకొని భూమిని తిరిగి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పంగిడిసోమారం గ్రామానికి చెందిన బోయిని లచ్చయ్య తన భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన కాడం బీరయ్య తమ గ్రామంలోని కురుమ గూడెంలో మురుగు కాలువలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన ఉప్పరి ఆశ్రిత తనకు సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని వల్లభాయినగర్ కు చెందిన వెల్దండి మల్లేశ్వరి తన భర్త మరణించినందున ఆయన పేరిట ఉన్న పింఛన్ తన పేరిట మార్చి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 48 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల వివరాలు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 29, 2026:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాలు అందించి ఓటర్ల నుండి సేకరించిన సమాచారం బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 21, 15 వార్డులలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను మండల తహసిల్దార్ సతీష్ కుమార్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని, ఓటర్ల నుండి సేకరించిన వివరాలను బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బి ఎల్ ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బి ఎల్ ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో ఇంటింటి సర్ సర్వే

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



ఆమనగల్ మున్సిపాలిటీ లోని 8వ వార్డు బీసీ కాలనీలో సోమవారం బూత్ నెంబర్ 195 పరిధిలో బీఎల్ఓ, బీఎల్ఏలు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా వివరాల పరిశీలన, అర్హులైన ఓటర్ల వివరాల సేకరణ, అవసరమైన మార్పులు చేర్పులపై బీసీ కాలని ప్రజలతో మాట్లాడారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, వార్డు ప్రజలకు అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ సంతోష, బీఎల్ఏలు పద్మ ప్రశాంత్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్.29.**



మహబూబాబాద్, జిల్లా లో ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తొ కలిసి దరఖాస్తులను స్వీకరించారు .

ఈ సందర్భంగా గూడూరు మండలం వెంగంపేట గ్రామానికి చెందిన కట్ల పార్వతి తాను ఉన్న ఇల్లు శిథిలావస్థకు చేరడంతో దానిని కూల్చివేసి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో రేకుల షెడ్ లో కిరాయికి ఉంటున్నామని అది ఈ మద్య కురిసే వర్షాలకు శిథిలావస్థకు చేరుకోవడం జరిగిందని దయచేసి తమ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరారు.

మరిపెడ మండలం వీరారం తండ కు చెందిన డి.రమేష తనకున్న పట్టా భూమిలోని కొంత భూమి గుర్తు తెలియని వ్యక్తీ అక్రమంగా పట్టా చేయించుకున్నారని అట్టి పట్టాను రద్దు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు.

పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన సుధగాని యాధలక్ష్మి 2023-24 సం.లో గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసి యం.బి రికార్డు అయిన బిల్లులను ఇప్పించగలరని కోరారు.

నిర్వహించిన ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించి (205) దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి పరిశీలించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ నాగలక్ష్మి, డిప్యుటీ కలెక్టర్.జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్

**ఎల్కతుర్తి జూన్ 29(జనసముద్రం)**





శ్రీ భద్రకాళీ దేవస్థానం ను బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సోమవారం సాయంకాలం సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మహామండపంలో మహదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించారు. అలాగే ఆలయ స్థల పురాణాన్ని వివరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కె. లక్ష్మణ్, మార్తినేని ధర్మారావు, రావు పద్మ, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, డా. కాళీ ప్రసాద్, కొండేటి శ్రీధర్, గంటా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలి..

**సర్పంచ్ మునగపాటి నవీన్**

**మహేశ్వరం, జూన్ 29, జనసముద్రం న్యూస్**



సర్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ తెలిపారు. సోమవారం మహేశ్వరంలో జరుగుతున్న సర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశం మేరకు ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దడానికి మన ఇంటికి వద్దకు వచ్చే బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ ల కు ప్రజలు సరైన వివరాలను అందించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఫారం 6 ద్వారా కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. వలస వెళ్లిన వారు చనిపోయిన వారి వివరాలను అధికారులకు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బూతు లెవెల్ సూపర్వైజర్ లింగారెడ్డి, ఉప సర్పంచ్ జోరల రమేష్, శివగంగ దేవాలయం చైర్మన్ ఆల్లె కుమార్ వార్డు సభ్యులు తింగిరి గారి బేబీ, పొల్కం సునీత, కిష్టమ్మ సంజీవ ,ఎస్ కే ఆజాం, స్వాతి ,పరమేష్, శ్రీశైలం, ఆకుల వీరి బాబు, సున్నం స్వప్న, రూ, చంద్రమౌళి, బిఎల్వోలు, ఖానాపురం సుష్మ, వనంపల్లి శ్రావణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 29, 2026:**





విద్యావ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను సందర్శించి వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లు, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంస్థల అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యా సంవత్సరం ప్రారంభమైనందున జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరుగుతుందని, విద్యాశాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్దేశిత కార్యచరణ ప్రకారం ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టాలి,

**• తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 29, 2026:**





భారత దేశ ఎన్నికల సంఘం నిర్దేశిత కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ నిర్దేశిత కార్యచరణ ప్రకారం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, వివరాల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని, ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదై ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పేర్లు, ఇంటిపేర్లు, మహిళల వివాహానంతర ఇంటిపేరు మార్పులు వంటి వ్యత్యాసాలను పరిశీలించి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ బూత్ స్థాయి అధికారుల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు అందుబాటులో ఉంచాలని, రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లతో తరచూ సమావేశాలు నిర్వహించి ఓటరు జాబితాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి శనివారం జిల్లా స్థాయిలో, ప్రతి వారం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు బి.ఎల్.ఓ. యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎం.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఎం.సి.సి. క్యాడెట్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని వినియోగించుకోవాలని, గిరిజన, సరిహద్దు ప్రాంతాలలో స్థానిక భాష తెలిసిన హెల్పింగ్ హ్యాండ్స్‌ను నియమించాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించిన అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ పూర్తి అయిన స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అతికించాలని, ఫారాల పూరణ, సమర్పణపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రతి ఈ.ఆర్.ఓ., ఎ.ఈ.ఆర్.ఓ. క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పనులను పర్యవేక్షించి, ప్రతి ఎన్యూమరేషన్ ఫారంపై సంబంధిత ఓటరు సంతకం ఉండేలా బూత్ స్థాయి అధికారులు నిర్ధారించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విధుల సమయంలో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా గుర్తింపు కార్డు ధరించాలని, కొత్తగా నియమితులైన బూత్ స్థాయి అధికారులకు సంబంధిత ఈ.ఆర్.ఓ.లు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో 3 శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని, ఎన్యూమరేషన్ ఫారాలు, బి.ఎల్.ఓ. కిట్లు, ప్రచార సామగ్రి పంపిణీ పూర్తి చేయబడి, ఇంటింటి సర్వే కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక రుణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 29, 2026: మంచిర్యాల**





జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. చేతన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జి.ఉపేందర్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ నటరాజ్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను 8 వేల 796 కోట్ల రూపాయల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మార్చ్-2026 వరకు పంట రుణాలకు 2 వేల 541 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వేయి 521 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలకు గాను 922 కోట్ల రూపాయలకు గాను 673 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వ్యవసాయ రంగానికి 4 వేల 322 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 2 వేయి 673 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 1 వేయి 105 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 610 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 138 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 8 కోట్ల 42 లక్షల రూపాయలు, గృహనిర్మాణ రుణాల లక్ష్యం 269 కోట్ల రూపాయలకు గాను 67 కోట్ల 53 లక్షల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 5 వేల 936 కోట్ల రూపాయలకు గాను 3 వేల 449 కోట్ల రూపాయలు, ప్రాధాన్యేతర రంగాల క్రింద 1 వేయి 940 కోట్ల రూపాయలకు గాను 2 వేల 558 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 21 వేల 757 మందికి 248 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ పథకం క్రింద 3 లక్షల 12 వేల 359 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 31 వేల 115 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 3 లక్షల 41 వేల 397 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 42 వేల 194 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా యువతకు శిక్షణ అందించి ఆర్థిక చేయూతతో ప్రోత్సహించాలని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు క్రింద చేపల పెంపకం కొరకు 64 మంది లబ్దిదారులకు, పాడి పశువులకు గాను 308 మంది లబ్దిదారులకు లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. స్వయం ప్రాధాన్యత రంగాలలో రుణాల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన మహిళలకు టస్సర్ అభివృద్ధిపై అవసరమైన శిక్షణ అందించి ప్రోత్సహించాలని, ఒకే రకమైన వృత్తి కొనసాగించేవారు ఒక క్లస్టర్ గా ఏర్పడి వ్యాపారం చేసినట్లయితే ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. స్త్రీ నిధి రుణాలను ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతులకు రుణాల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

**వచ్చే అసెంబ్లీకి ఇప్పటి నుంచే కసరత్తు పార్టీ శ్రేణులకు కిషన్ రెడ్డి పిలుపు**

మనమందరం ఇప్పటి నుంచే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన
అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న మూడు కార్పొరేషన్ ఎన్నికలతో పాటు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ రోజు నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు. రానున్న ట్రై-కార్పొరేషన్ ఎన్నికల్లో మూడింటికి మూడు స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ప్రజల్లో తిరగాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి బాధ్యతగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్ నగరం ప్రస్తుతం మజ్లిస్ పార్టీ కబంధ హస్తాల్లో చిక్కుకుందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో ఏ అధికారులు ఉండాలో, ఎవరు ఎక్కడ పని చేయాలో సెక్రటేరియట్ నుండి కాకుండా దారుసలాం నుండి వచ్చే ఆదేశాలే నిర్ణయిస్తున్నా యని మండిపడ్డారు. ఈ దారుణమైన పరిస్థితి మారాలంటే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు గతంలో బీఆర్ఎస్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారని, కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా ప్రజలను మోసం చేసి మజ్లిస్ పార్టీకే కొమ్ముకాశాయని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి 50 శాతం స్థానాలు అందించి మోదీ ప్రభుత్వానికి అండగా నిలిచారని, అదే నమ్మకంతో రాష్ట్రంలోనూ మార్పు కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. నగరంలో,రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'సర్' ప్రక్రియపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మజ్లిస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. సర్ వస్తుందంటే మజ్లిస్ పార్టీ ఎందుకు అంతగా భయపడుతోంది? పాతబస్తీలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు, ఇతర అక్రమ వలసదారుల ఓట్లు ఎక్కడ తొలగిపోతాయోనని వారికి వణుకు పుడుతోందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల మీద నమ్మకం లేకపోవడం శోచనీయమన్నారు. ఈ ప్రక్రియలో పనిచేసేది కేంద్ర అధికారులు కాదు, తెలంగాణ ఉద్యోగులేనని గుర్తుచేశారు. గత 2002 లో ఇలాంటి సర్వే జరిగినప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ భాగస్వామ్యమే ఉందని, నాడు లేని భయం ఈ రోజు ఎందుకు అని నిలదీశారు. పశ్చిమ బెంగాల్‌లో ఒకప్పుడు అక్రమ వలసదారులు మనవాళ్లపై అరాచకాలు చేశారని, కానీ అక్కడ బీజేపీ పట్టు సాధించాక వారంతా తోకముడిచి బంగ్లాదేశ్ పారిపోతున్నారని వివరించారు. నగర రక్షణ కోసం 'సర్' లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, దీనిని అడ్డుకోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరిత ప్రచారాలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి హెచ్చరించారు. ఒకవేళ మీ ఓటు హైదరాబాద్‌లో ఉంటే గ్రామాల్లో రేషన్ కార్డులు, పింఛన్లు పోతాయంటూ కాంగ్రెస్ నాయకులు అమాయక ప్రజలను బెదిరిస్తున్నారు. ఓటు హక్కుకు, సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం ఉండదు. దీనివల్ల ఎవరి కార్డులు కట్ అవ్వవని ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యకర్తలంతా బీఎల్‌ఓలతో కలిసి తిరిగి ప్రజల ఓటు హక్కును కాపాడాలని సూచించారు.

# ప్రజావాణిలో 12 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ నితికా పంత్




**29జూన్ 2026,జనసముద్రం న్యూస్ :**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విన్నారు. అందిన ఫిర్యాదులను చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 12 ఫిర్యాదులు అందగా, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు చేరువగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

# దళితుడు స్పీకర్ చైర్ లో కూర్చుకోవడం బీఆర్ఎస్ కు ఇష్టం లేదు

**మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే చొప్పదండి**

రాష్ట్ర శాసనసభ స్పీకర్ పైన కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడాడ నీ తెలిపారు అసెంబ్లీ స్పీకర్ వ్యవస్థకు ఉన్న గౌరవాన్ని కించపర్చేలా మాట్లాడాడు.. తక్షణమే కేటీఆర్ క్షమాపణ చెప్పాలి.. అని డిమాండ్ చేశారు అసెంబ్లీ స్పీకర్ ను ఎవరూ ప్రశ్నించడానికి వీలులేద నీ అన్నారు అసెంబ్లీ స్పీకర్ పైన కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడారు.. అహంకారం నెత్తికెక్కి కళ్లు కనిపించడం లేద నీ తెలిపారు స్పీకర్ దళితుడు కాబట్టే కించపర్చేలా మాట్లాడుతున్నాడు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ స్పీకర్ చైర్ లో దళితుడు కూర్చున్నాడు కాబట్టే అసెంబ్లీకి రావడం లేద నీ తెలిపారు గతంలో అనేక సార్లు బీఆర్ఎస్ శాసనసభ్యులు స్పీకర్ పట్ల ఎలా వ్యవహరించారో చూశాం. అని దళితుడు స్పీకర్ చైర్ లో కూర్చుకోవడం బీఆర్ఎస్ కు ఇష్టం లేద నీ ధ్వజమెత్తారు కేటీఆర్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ను ధ్రుతరాష్ట్రుడుతో పోల్చి అవమానించార నీ తెలిపారు పదేళ్లు అధికారంలో ఉండి 60 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను చేర్చుకున్నార నీ అన్నారు పార్టీలకు పార్టీలను విలీనం చేసుకున్న నీచ చరిత్ర మీది.. మీరా స్పీకర్ తో మాట్లాడేద నీ బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన స్పీకర్లు డమ్మీలుగా మారిపోయి అప్పటి సీఎం అడుగులకు మడుగులు వత్తారు.. ప్రతిపక్షాలు ఇచ్చిన పార్టీ ఫిరాయింపు పిటిషన్లను ఆ నాటి స్పీకర్లు పట్టించుకోలేద నీ అన్నోఘోరాలు, నేరాలు చేశారు కాబట్టే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టింది.. మారకపోతే ఇంకా అధ్వాన్నస్థితికి చేరుకుంటారని పేర్కొన్నారు.బహిరంగంగా స్పీకర్ కు క్షమాపణ చెప్పాలి.. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంద నీ కేటీఆర్ నోరు తెరిస్తే అబద్దాలు ఆడుతున్నాడు.. దేశ భద్రత కోసం నేవీ రాడార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే బీజేపీతో కలిసిపోయారని తప్పుడు ప్రచారం చేశారనీ అన్నారు భూమి ఆకాశం ఉన్నంత వరకు బీజేపీ, కాంగ్రెస్ కలవం.. బీఆర్ఎస్ గతంలో బీజేపీతో కలిసి ఉంది...ఇప్పుడు కూడా కొనసాగుతుంద నీ తెలిపారు అబద్దాల్లో కేటీఆర్, హరీష్ రావు పోటీపడుతున్నారు.అబద్దాల్లో బ్రాండ్ అంబాసిడర్లు గా మారార నీ వివరించారు అబద్దాల్లో అస్కర్ అవార్డు కేటీఆర్, హరీష్ రావు కు ఇవ్వొచ్చు పదేళ్లు బీజేపీతో అంటకాగారు.. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాలకు మద్దతు ఇచ్చార నీ అన్నారు ఉప రాష్ట్ర పతి ఎన్నికల్లో మద్దతు ఇచ్చారు.. బీజేపీలో విలీనం చేయాలని , పొత్తు పెట్టుకోవాలని బీఆర్ఎస్ లోచర్చ జరుగుతోంద నీ తెలిపారు పొత్తులు పెట్టుకున్నా, విలీనం చేసుకున్నా మమ్మల్ని ఏమీ చేయలేరు.. రెండు సార్లు ప్రజలు అధికారం ఇచ్చినా బీఆర్ఎస్ పార్టీ తప్పులు చేసింద నీ దుయ్యబట్టారు ఇక తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ అవసరం లేదు.. కారు కూతలు, అబద్దాలు ఇప్పటికైనా ఆపాలి.. మూసీ ప్రక్షాళన కు అడ్డుపడుతున్నార నీ అన్నారు 16 వేల కోట్లు పెట్టి మూసీ ని ప్రక్షాళన చేశామని చెపుతున్నారు.. ఆ డబ్బు ఎక్కడికి పోయింద నీ మూసీ లోచుక్క నీరు ను కూడా శుభ్రం చేయలేదు..ఎన్ని కుట్రలు , కుతంత్రాలు చేసినా మూసీ ప్రక్షాళనను ఆపలేర నీ తెలిపారు తెలంగాణ ఎలా ముందుకు వెళ్తుందో కళ్లు తెరిచి చూడాలి.. అప్పుల తెలంగాణను మా ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం.. అని అభినందించకపోయినా పర్వాలేదు కాని విమర్శలు చేయొద్దు.. మెట్రో రైలు, యూరియా కోటా లాంటి అంశాలపైన కేంద్రాన్ని ఎందుకు బీఆర్ఎస్ ప్రశ్నించలేద నీ విమర్శించారు రెండు మూడు ఏళ్లలో బీఆర్ఎస్ ఉండద నీ బీజేపీ దేశంలోనే రాదు..ఇక తెలంగాణ లో ఎలా వస్తుంది.. వచ్చే ఎన్నికల్లో మేమే డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేస్తాం.. రాష్ట్రంలో, కేంద్రంలో మేం సర్కార్ ఏర్పాటు చేస్తాం.. అని పేర్కొన్నారు


# పోలీసు శాఖ పరిపాలనలో సమన్వయం, పర్యవేక్షణకు పెద్దపీట

**- ఖాళీ గా ఉన్న డీఐజీ పోస్టులకు సీనియర్ ఐపీఎస్ అధికారులకు అదనపు బాధ్యతలు "**

రాష్ట్ర పోలీసు పరిపాలనలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జిల్లా ఎస్పీలు, పోలీసు కమిషనర్లు కు ఉన్నత స్థాయి అధికారుల మధ్య పరిపాలనా సమన్వయాన్ని మరింత పటిష్ఠం చేయడం, సమాచార మార్పిడి వేగవంతం చేయడం, పర్యవేక్షణ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొంతకాలంగా ఖాళీగా ఉన్న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీఐజీ) పోస్టులకు అదనపు బాధ్యతలను సీనియర్ ఐపీఎస్ అధికారులకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.డీఐజీ స్థాయి అధికారులు జిల్లా ఎస్పీలు, పోలీసు కమిషనర్లు మరియు ఉన్నత స్థాయి పోలీసు ప్రధాన కార్యాలయం మధ్య అనుసంధానంగా, వారధిగా పనిచేస్తారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ , నేర నియంత్రణ, పరిపాలనా వ్యవహారాలు, శాఖాపరమైన పర్యవేక్షణ, సమీక్షలు, ప్రభుత్వ ఆదేశాల అమలు వంటి అంశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఈ నేపథ్యంలో ఖాళీగా ఉన్న డీఐజీ పోస్టులకు అనుభవజ్ఞులైన ఐపీఎస్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించడం ద్వారా పోలీసు వ్యవస్థలో సమన్వయం మరింత మెరుగుపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ఇందుకుగాను జనరల్ అడ్మినిస్ట్రేషన్ జి.ఓ.నెం. 931 ప్రకారం మొత్తం 12 మంది ఐపీఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు కల్పించారు.

**బదిలీలు, పోస్టింగ్‌లు**

- రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐ పి ఎస్ కు తన ప్రస్తుత బాధ్యతలతో పాటు డీఐజీ, జోన్-1 (కాళేశ్వరం) అదనపు బాధ్యతలు అప్పగించారు.- హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డా. జోయెల్ డేవిస్ కు డీఐజీ, జోన్-5 (యాదాద్రి) అదనపు బాధ్యతలు కేటాయించారు.- వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గా బదిలీ చేయడంతో పాటు డీఐజీ,



# చివరి దశలో 'క్వీన్ 2'

పెళ్లి రద్దయిన ఓ అమ్మాయి.. తిరిగి తన జీవితాన్ని ఎలా చక్కదిద్దుకుందనే కథాంశం ఆధారంగా రూపొందిన చిత్రం 'క్వీన్'. బాలీవుడ్ కథానాయిక కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా 2013లో విడుదలై ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంది. దీనికి సీక్వెల్‌గా 'క్వీన్ 2' రాబోతున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. వికాస్ బల్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఇప్పుడు దీని గురించి మరో ఆసక్తికర విషయం నెట్టింట్లో చక్కర్లు కొడుతుంది. తాజాగా శరవేగంగా జరుగుతోన్న ఈ సినిమా చిత్రీకరణ చివరి దశకు చేరుకుందని, జులై మొదటి వారంలో ముగుస్తుందని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం కథానాయికకు సంబంధించిన కొన్ని భావోద్వేగ సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారని సమాచారం.

# వైజాగ్ వేదికగా నేడు లెనిన్ ట్రైలర్ విడుదల




అక్కినేని అఖిల్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మాస్ కంబ్యాక్ మూవీ 'లెనిన్' ఇప్పుడు ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొనగా, తాజాగా ట్రైలర్ లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతోంది. చిత్ర బృందం 'లెనిన్' థియేట్రికల్ ట్రైలర్‌ను జూన్ 30న విశాఖపట్నంలో గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించింది. సాయంత్రం 4 గంటలకు నగరంలోని ప్రముఖ శరత్ థియేటర్‌లో ఈ ఈవెంట్ జరగనుంది. ట్రైలర్ లాంచ్ కోసం ఇప్పటికే భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అఖిల్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది.

ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోస్టర్‌లో అఖిల్ పూర్తిస్థాయి రస్టిక్ లుక్‌లో సైకిల్ తొక్కుతూ కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. 'ఏజెంట్' తర్వాత అఖిల్ నుంచి వస్తున్న ఈ సినిమా ఆయన కెరీర్‌కు కీలకంగా మారనుంది. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, ఈసారి పూర్తిస్థాయి మాస్ యాక్షన్ కథను ఎంచుకోవడం విశేషం. ఈ చిత్రంలో అఖిల్ సరసన యువ నటి భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. వీరిద్దరి కెమిస్ట్రీ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై మంచి అంచనాలు నెలకొన్నాయి. జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'లెనిన్' చిత్రం అఖిల్ కెరీర్‌లో అత్యంత కీలకమైన సినిమాగా భావిస్తున్నారు.

# రెండు సినిమాలే అయినా ఎన్నో యుద్ధాలు చేశాం
## రాహుల్ సాంకృత్యాయన్‌కు విజయ్ బర్త్‌డే విషెస్




విజయ్ దేవరకొండ హీరోగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'రణబాలి'. నేడు రాహుల్ పుట్టినరోజు సందర్భంగా విజయ్ ఆయనకు విషెస్ చెప్పారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'టాక్సీవాలా'ను గుర్తుచేసుకున్నారు. టాక్సీవాలా' వచ్చి తొమ్మిదేళ్లు దాటింది. ఈ తొమ్మిదేళ్లలో మనమిద్దరం ఎన్నో విషయాల్లో ఎదిగాం. అర్థవంతమైన కథలు రాయాలి.. ప్రేక్షకులను అలరించాలనే నీ పట్టుదలలో.. నీ పాత్రకు ప్రాణం పోయాలనే నా తపనలో ఎలాంటి మార్పు రాలేదు. మనం కలిసి చేసింది కేవలం రెండు సినిమాలే.. అయినా వాటి కోసం ఎన్నో యుద్ధాలు చేశాం. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాం. అన్ని అడ్డంకుల మధ్య విడుదలైన మన మొదటి సినిమా. ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు రెండో చిత్రానికి కూడా నేను నీకు తోడుగా ఉన్నాను. మనం మళ్లీ ఆ ప్రేక్షకాదరణను పునరావృతం చేద్దాం. విజయాన్ని అందుకుందాం అని విజయ్ దేవరకొండ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రాహుల్ సినిమాలో భాగమవడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు విజయ్ తెలిపారు. ఆయన పనితనాన్ని ప్రపంచం చూడబోతున్నందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని పేర్కొన్నారు. విజయ్ దేవరకొండకు జోడీగా రష్మిక నటిస్తోన్న ఈ సినిమా సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'రణబాలి' చిత్రం రూపొందుతోంది.

# మెగా ఫోన్ పట్టిన రామ్ పోతినేని




ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన సినీ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ప్రస్తుతం రాపో23' పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రం రామ్ కెరీర్‌లోనే అత్యధిక బ్జడెట్‌తో రూపొందుతున్న సినిమాగా నిలవనుంది. ఈ సినిమాతో రామ్ కేవలం హీరోగానే కాకుండా దర్శకుడిగా కూడా కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టడం విశేషం. ఇప్పటివరకు నటుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రామ్, ఈసారి మెగా ఫోన్ పట్టి దర్శకుడిగా కూడా తన ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. అంతేకాకుండా ఈ చిత్రానికి సంబంధించిన ఒరిజినల్ స్టోరీని కూడా స్వయంగా రామ్ రాసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లో సంప్రదాయబద్ధంగా 'రాపో23' పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. నిర్మాత కృష్ణ పోతినేని స్క్రిప్ట్‌ను రామ్‌కు అందజేయగా, సీనియర్ నటుడు మురళీమోహన్ ముహూర్తపు షాట్‌కు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ నిర్మాత పీవీ రవికిశోర్ క్లాప్ కొట్టగా, తొలి షాట్‌కు స్వయంగా రామ్ దర్శకత్వం వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభమైంది. రామ్‌తో పాటు ప్రధాన తారాగణం ఇప్పటికే సెట్స్‌లో జాయిన్ అయినట్లు సమాచారం.ఈ చిత్రాన్ని కృష్ణ పోతినేని నూతనంగా స్థాపించిన 'రాపో సినిమాటిక్స్' బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రామ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. నిర్మాణ విలువలు, సాంకేతిక నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా సినిమాను రూపొందించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

# తక్కువ మాటలు.. ఎక్కువ పని: అభిమానికి సమంత రిప్లై

ప్రస్తుతం అగ్రకథానాయిక సమంత డబుల్ హ్యాపీనెస్‌లో ఉన్న విషయం తెలిసిందే. సుదీర్ఘ విరామం తర్వాత ఆమె నటించిన 'మా ఇంటి బంగారం' విజయం సాధించడంతో అభిమానులు వరుస పోస్ట్‌లు పెడుతున్నారు. వారందరికీ సమంత (ఝుమ్మిత్రు) రిప్లై ఇస్తున్నారు. తాజాగా ఓ అభిమాని పోస్ట్‌ను ఇన్‌స్టాలో షేర్ చేసిన ఆమె ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'డియర్ స్వర్ణ (సినిమాలో సమంత పాత్ర పేరు).. ఇంట్లో ఆడపిల్లలు ఎప్పుడూ మహాలక్ష్మిలా ఉండాల్సిన అవసరం లేదు.. ఒక్కోసారి కాళిమాతలాగా కూడా మారాలని నువ్వు నిరూపించావు..' అని సదరు నెటిజన్ చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. ఈ పోస్ట్‌ను షేర్ చేసిన సమంత.. 'తక్కువ మాట్లాడాలి. ఎక్కువ పనిచేయాలి. మన పనే మన విజయాన్ని చూపిస్తుంది. మీ అందరి అభిమానానికి కృతజ్ఞతలు. మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది' అని రాసుకొచ్చారు.

**రూ.73కోట్ల 'మా ఇంటి బంగారం'..**

కాగా.. విడుదలకు ముందు నుంచే టికెట్ల బుకింగ్స్‌లో హవా చూపిన ఈ చిత్రం.. విడుదల అనంతరం మౌత్ టాక్‌తో మంచి వసూళ్లను ఖాతాలో వేసుకుంటోంది. పది రోజుల్లో రూ.73కోట్లు సాధించింది. నార్త్ అమెరికాలో రెండు మిలియన్ల క్లబ్‌లో చేరింది. దీంతో త్వరలోనే ఈ సినిమా రూ.100కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు విశ్వాసంగా ఉన్నారు.




# ఇరుముడి కట్టు లిరికల్ వీడియో విడుదల

మాస్ మహారాజా రవితేజ హీరోగా దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న డివోషనల్ థ్రిల్లర్ 'ఇరుముడి' సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన తొలి పాట 'ఇరుముడి కట్టు' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అయ్యప్ప స్వామి భక్తి నేపథ్యంలో రూపొందిన ఈ గీతం భక్తి భావాలను మళ్లీ మళ్లీ గుర్తు చేసేలా ఉండటంతో సోషల్ మీడియాలో మంచి స్పందనను సొంతం చేసుకుంది. సోమవారం చిత్ర బృందం విడుదల చేసిన ఈ లిరికల్ వీడియోలో రవితేజ భక్తి పారవశ్యంలో మునిగిపోయిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ ప్రారంభమయ్యే ఈ పాట, చివరి వరకు భక్తి రసాన్ని కొనసాగిస్తూ శ్రోతలను అలరిస్తోంది.

పాటలో అయ్యప్ప మాలధారణలో కనిపించిన రవితేజ, భక్తి భావాలతో నిండిన స్టెప్పులు వేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన లుక్, ఎక్స్‌ప్రెషన్స్, పాట చిత్రీకరణకు సంబంధించిన విజువల్స్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ పాట సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే సినిమాలో రెండు అయ్యప్ప స్వామి భక్తి గీతాలు ఉంటాయని ఆయన వెల్లడించారు. అందులో భాగంగా విడుదలైన తొలి పాటకు సంగీతం, ఆర్కెస్ట్రేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ గీతాన్ని గాయకుడు అనంతు తన స్వరంతో అద్భుతంగా ఆలపించారు. పాట సాహిత్యాన్ని దర్శకుడు శివ నిర్వాణ, రచయిత కళ్యాణ్ చక్రవర్తితో కలిసి రాయడం విశేషం. 'ఇరుముడి' సినిమాలో భక్తి, భావోద్వేగాలు, థ్రిల్ అంశాలు సమపాళ్లలో ఉండనున్నాయని సమాచారం. ఫస్ట్ సాంగ్‌కు వస్తోన్న స్పందనను చూస్తుంటే సినిమా సంగీతం కూడా ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# మాదారబోయిన ఐలయ్య ఈ మొక్కలో జీవించి ఉంటాడు

- ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు
- హరిత మిత్ర అవార్డు గ్రహీత.ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం .న్యూస్ జూన్ 29**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న ఆధ్వర్యంలో యాదవ నగర్ కాలనిలో సంవత్సరికం సందర్భంగా ఐలయ్య జ్ఞాపకార్థంగా వారికి హిమయిత్ మామిడి మొక్కను ఇచ్చాడు.వెంకన్న మాట్లాడుతూ..రోజుకు రోజు పెరిగి పోతున్నా కాలుష్యన్ని. నీవరించాలి అంటే విరివిరి మొక్కలు నాటలని అన్నారు మీరు కూడా మీ పుట్టిన రోజు. పెళ్లి రోజు. అమ్మ నాన్నల జ్ఞాపకర్థంల సందర్భంగా మొక్కలు నాటి వాటిని వృక్షాలు అయేంత వరకు సంరక్షించాలని తెలుపుతూ పర్యావరణపై నిరంతరం ప్రజల్లో. పూర్తి అవగాహనా ఉన్న ఎందుకో పర్యావరణ పై శ్రద్ద చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకంటే ఈ సంవత్సరం వర్షాలు జూన్ నెల పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు తగిన వర్షాలు పడలేదని దీనికి కారణం చెట్లను నరకడం వల్లే నాని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజులల్లో వర్షాలు పడక పంటలు పండక. భూమి వేడి ఎక్కి గాలి లేక ఆక్సీజన్ అందాకా మనుషులు పిట్టల్ల రాలి పోతారని తెలిపారు అందుకే ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి ఇది వృక్షం అయెంత వరకు రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు భార్య.కొడుకులు. కొడళు ..తదితరులు పాల్గొన్నారు.

# రుస్తుంబాధ పంచాయతీ సమీపంలో చెత్తకుప్ప






- శానిటేషన్ కరువు..
- అధికారుల స్పందించాలని స్థానికుల వినతి

**నరసాపురం జూన్ 29 జనసముద్రం**

నరసాపురం మండలంలోని రుస్తుంబాధ గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో రహదారి పక్కన భారీగా చెత్త పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పంచాయతీ కార్యాలయం వద్దనే చెత్తకుప్పలు ఉండటంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసర ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. సకాలంలో చెత్తను తొలగించకపోవడం, పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో శానిటేషన్ వ్యవస్థపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలో చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి, గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని గ్రామస్థులు కోరుతున్నారు.
ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శాశ్వత చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డుపైనే వాహనాల పార్కింగ్..








- ట్రాఫిక్ కు దూరంగా బ్యాంకు ను మార్చేయాలి ప్రయాణికులు వినతి
- ట్రాఫిక్ సమస్యతో ప్రజలకు ఇబ్బందులు
- పట్టించుకోని ట్రాఫిక్ నియంత్రణ అధికారులు

**మొగల్తూరు జూన్ 29 జనసముద్రం**

మొగల్తూరు స్టేట్ బ్యాంక్ వద్ద ప్రధాన రహదారిపై వాహనాలను విచక్షణారహితంగా పార్క్ చేయడం వల్ల తీవ్రట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి ఉన్న 12 అడుగుల ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాలను నిలిపివేయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ట్రాఫిక్ నిలిచిపోవడంతోవిద్యార్థులు,ఉద్యోగులు,అత్యవసర సేవల వాహనాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.
స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ట్రాఫిక్ నియంత్రణలో అధికారుల చర్యలు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్డుపై వాహనాలు నిలిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు, ప్రయాణికులు ట్రాఫిక్ అధికారులను కోరుతున్నారు.

# పల్స్ పోలియో 95. 05 శాతం



**నెల్లూరు, జూన్ 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లాలో పల్స్ పోలియో దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. సుజాత సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జనసమూ జన సముద్రం జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం మొదటి రోజు అనగా తేదీ 28న జిల్లాల గుర్తించిన 2,67,750 మంది
5 సంవత్సరాలలోపు పిల్లలకు గాను 2,54,510పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్టు, 95.05% ప్రగతి సాధించినట్లుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ వి. సుజాత తెలియజేస్తున్నారు.
ఏ కారణం చేతైనా మొదటి రోజు పోలియో చుక్కలు వేయించుకొని ఐదు సంవత్సరంలోపు పిల్లల తల్లిదండ్రులు సోమవారం మరియు మంగళవారం మీ ఇంటింటికి వైద్య ఆరోగ్య సిబ్బంది సందర్శించినప్పుడు మీ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.
జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసినందుకు కృషి చేసిన ప్రతి ఒక్క వైద్య ఆరోగ్య అధికారి,సిబ్బందిని మరియు దీనికి సహకరించిన ఇతర శాఖల అధికారులు, సిబ్బంది,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. సుజాత ధన్యవాదాలు తెలియజేశారు.

# ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు జిల్లా కలెక్టర్ అంకిత్

## ములకలపల్లిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్


**జనసముద్రం న్యూస్ జూన్:29**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**

ఉబ్బనపల్లి ప్రసాద్ జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ములకలపల్లి మండలం లో పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంతో పాటు ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు
మొదట ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీ ఎల్ వో లు) ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలు పంపిణీ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో
పరిశీలించారు ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని బీఎల్ వో ల కు సూచించారు ఫారాల పంపిణీ సందర్భంగా ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు ఇంటింటికీ వెళ్లే సమయంలో ప్రతి కుటుంబాన్ని తప్పనిసరిగా కలుసుకుని అవసరమైన వివరాలను నమోదు చేయాలని ఏ ఒక్క అర్హుడూ మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అనంతరం దరఖాస్తుల స్వీకరణ పరిశీలన ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓటరు జాబితా సవరణను పూర్తిస్థాయి పారదర్శకతతో భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి అర్హులైన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు ప్రజలు కూడా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన ఫారాలను గడువులోపు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు అనంతరం ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు మౌలిక సదుపాయాలు పరిశుభ్రత రోగులకు అందిస్తున్న చికిత్స విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు ఇన్‌పేషెంట్ వార్డు ఔట్‌పేషెంట్ వార్డు ప్రసూతి గది రక్త పరీక్షల గది ఫార్మసీ ఔషధ నిల్వ కేంద్రం ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రికి రోజువారీగా వచ్చే ఔట్‌పేషెంట్ల సంఖ్య చికిత్స పొందుతున్న ఇన్‌పేషెంట్ల సంఖ్య నిర్వహిస్తున్న రక్త పరీక్షలు ఇతర నిర్ధారణ పరీక్షల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా ఔషధ నిల్వలు ఎంత మేరకు ఉన్నాయో పరిశీలించారు అవసరమైన మందులు పరీక్షా సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి వైద్యులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా వైరల్ జ్వరాలు నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులు పరీక్షా కిట్లు వైద్య సామగ్రిని తగినంతగా నిల్వ ఉంచాలని ఆదేశించారు ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత దోమల నివారణ చర్యలు సురక్షితమైన తాగునీటి వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు ఆసుపత్రి ప్రాంగణం వార్డులు పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ స్వాతి బిందు డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి వైద్యాధికారి డాక్టర్ సాయి కళ్యాణ్ హెల్త్ సూపర్‌వైజర్ శ్రీకృష్ణ మెడికల్ సిబ్బంది ఇమ్రాన్ బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) తదితరులు పాల్గొన్నారు

# అరకు నియోజకవర్గ పర్యటనలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## శ్రీ కొణిదెల నాగబాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన

## అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి



**అనంతగిరి :జనసముద్రం న్యూస్ జూన్ 30**

ఈరోజు అరకు నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ శ్రీ కొణిదెల నాగబాబు గారిని అనంతగిరి జనసేన పార్టీ మండలఅధ్యక్షులుచిట్టంమురళి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతానికి నాగబాబు గారు నిరంతరం కృషి చేస్తూ పార్టీ కార్యకర్తలకు ధైర్యం, దిశానిర్దేశం అందిస్తున్నారని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు అనంతగిరి మండలంలో కార్యకర్తలతో కలిసి సమిష్టిగా పనిచేస్తున్నామని తెలిపారు.
అనంతగిరి మండలంలోని గిరిజన ప్రాంతాల సమస్యలు, పార్టీ నిర్మాణ కార్యక్రమాలు, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేపడుతున్న కార్యక్రమాలగురించినాగబాబు గారికి వివరించారు. గిరిజనుల సంక్షేమం, షెడ్యూల్డ్ ప్రాంతాల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి పెట్టాలని కోరారు.
చిట్టం మురళి చేస్తున్న పార్టీ సేవలను అభినందించిన నాగబాబు గారు, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేయాలని, కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం అని పేర్కొన్నారు.
ఈ మర్యాదపూర్వక భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. అనంతగిరి మండలంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు చిట్టం మురళి తన పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# టిడిపి 37వ డివిజన్ అధ్యక్షుడి తొలగింపు తాత్కాలిక వాయిదా

- ఎస్ ఐ ఆరకార్యక్రమం అనంతరం కోటంరెడ్డి తుది నిర్ణయం
- 37వ డివిజన్లో సర్ కార్యక్రమాలు చేసేందుకు ప్రత్యేక పరిశీలకులు
- పరిశీలకుల ఆధ్వర్యంలో 37వ డివిజన్.లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాలు వేగవంతం చేయాలని నిర్ణయం





**నెల్లూరు, జూన్ 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోటంరెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రూరల్ పరిధిలోని కొన్ని డివిజన్లలో ఎస్ ఐ ఆర్ ఎన్యూమరేషన్ పత్రాలు కనీసం సగం కూడా ఇవ్వకపోవడంతో వాటిని నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా గుర్తించారు. మొదట 37వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిపై వేటు వేయాలని ఆయన నిర్ణయం తీసుకున్న చివరి నిమిషంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పూర్తయ్యే వరకు ఈ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి సీనియర్లు ఐనా వేటు తప్పదని హెచ్చరికలు పంపారు.
37వ డివిజన్లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసేందుకు ప్రత్యేక పరిశీలకులను ఏర్పాటు చేశారు.
ఎస్ ఐ ఆర్ కార్యక్రమం కార్యక్రమంను వారు ఇకనుంచి ఎప్పటికప్పుడు పరిశీలన చేయనున్నారు. ఈ డివిజన్లో 8700 ఓట్లు ఉన్నాయి. పది డివిజన్లకు సంబంధించి బిఎల్ఎల పనితీరు అత్యంత పేలవంగా ఉంది. ఇకనుంచి ప్రత్యేక పరిశీలకుల ఆధ్వర్యంలో 37 వ డివిజన్ లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాలను వేగవంతం చేయనున్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఎస్ ఐ ఆర్ సమీక్ష సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో కొన్ని ప్రాంతాలలో వెనక పడటం పట్ల అత్యంత ఆవేదన వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# విద్య తోనే సంపూర్ణ మనుగడ :-పొత్తూరి రామరాజు








**మొగల్తూరు జూన్ 29 జనసముద్రం**

ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ముత్యాలపల్లి గేదర్ల వంపు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి, ఆట వస్తువులను నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు ఈరోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం సమాజం పట్ల ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్నారులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.
పదవ తరగతి చదువుతున్న విద్యార్థికి తిరుమని భాను తేజ సైకిల్ అందించడం జరిగినది ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందిస్తూ, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో ట్రస్ట్ చేస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు
దొంగ శ్రీను,తిరుమని రాంబాబు,తిరుమని భాస్కర్ రావు , కొల్లాటి బాలకృష్ణ, పెంటయ్య, మూలస్వామి, నాగేశ్వరావు మామిడి శెట్టి సత్యనారాయణ, బొల్ల చంటి , వెలిది ముక్తేశ్రావు, కొల్లాటి గోపాలకృష్ణ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# ఒంటిమిట్టలో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,జూన్ 29 :**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో నిర్వహించే శ్రీ సీతారాముల పౌర్ణమి కల్యాణ మహోత్సవం సోమవారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానాలు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణ వేడుకలను నిర్వహించారు. ముందుగా స్వామివారికి నిత్యారాధనలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.

అనంతరం ఉత్సవమూర్తులైన శ్రీ సీతారామలక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి వైదిక సంప్రదాయాల ప్రకారం కల్యాణ ఘట్టాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. వేదఘోషలు, గోవింద నామస్మరణల మధ్య సాగిన ఈ దివ్యోత్సవం భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది.

కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలలతో పాటు పొరుగు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కల్యాణ సమయంలో స్వామివారికి పట్టువస్త్రాలు, మంగళసూత్రం, తలంబ్రాలు సమర్పించి విశేష పూజలు నిర్వహించారు. దంపతులు కుటుంబ సౌఖ్యం, సిరిసంపదలు, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అక్షింతలు పంపిణీ చేశారు. ఉత్సవ నిర్వహణలో ఆలయ అర్చకులు వీణా రాఘవాచారి మనోజ్ కుమారులు, టిటిడి అధికారులు సమన్వయంతో వ్యవహరించగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

ప్రతి పౌర్ణమి నిర్వహించే ఈ కల్యాణ మహోత్సవానికి విశిష్ట ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకిస్తే దాంపత్య సౌఖ్యం, సంతానాభివృద్ధి, సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో ప్రతి నెలా జరిగే పౌర్ణమి కల్యాణానికి భక్తుల రద్దీ నెలకొనడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

# విద్య రొట్టె పట్టిన ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

## పేద విద్యార్థులకు ఉచిత విద్య అందాలని కోరుకుంటూ రొట్టె వదిలిన విద్యార్థులు

**నెల్లూరు, జూన్ 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "తాలీం ఏ హునర్" కార్యక్రమం మరింత విస్తరించాలని కోరుకుంటూ విద్యార్థులు రొట్టెల పండుగలో ప్రత్యేకంగా "విద్య రొట్టె" వదిలారు. ఆ రొట్టెను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ స్వీకరించారు.

ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రొట్టెల పండుగకు సుమారు 20 లక్షల మంది భక్తులు విచ్చేశారని, వారికి అన్ని విధాలా సౌకర్యాలు కల్పించగలిగామా అనే బాధ్యత, ఆందోళన తమపై ఉందన్నారు.

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో "తాలీం ఏ హునర్" పేరుతో టాలెంట్ టెస్ట్ నిర్వహించి, ప్రతిభ కనబరిచిన 250 మంది విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ రెసిడెన్షియల్ విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని మరింత మంది పేద విద్యార్థులకు విస్తరించాలని



ఆకాంక్షిస్తూ విద్య రొట్టెను స్వీకరించామని చెప్పారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజినీర్లు, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, ఎన్.ఎం.డి ఫరూక్‌ల సహకారం, ఆశీర్వాదాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో ఎంపికై ప్రస్తుతం కార్పొరేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని అంజుం



మాట్లాడుతూ, కార్పొరేట్ విద్యను పొందడం ఎంతో అదృష్టమని, ఆ అవకాశాన్ని కల్పించిన ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, ఎన్.ఎం.డి ఫరూక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తహసీన్, దర్గా కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూర్ & రాజంపేట ట్రాఫిక్ డైవర్సన్

## - ప్రజలకు పోలీస్ శాఖ విజ్ఞప్తి..!



**- వి బి జి రామ్ జీ పథకం ప్రారంభోత్సవం..! భారీ సభ జన సమూహం సందర్భంగా..!!**

**- వాహనదారులు కి ఎటువంటి ఆటంకం లేకుండా వెళ్లడానికి దారులు మళ్లింపు..!**

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూన్ 29 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఓబులవారిపల్లి మండలం మంగంపేట మరియు ముక్క వారి పల్లి గ్రామ పరిధిలో జరుగుతున్న భారీ సభ కారణంగా..02-07-2026న ట్రాఫిక్ డైవర్షన్ ప్రజలకు పోలీసు శాఖ విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ముఖ్యమంత్రివర్యులు,ఉపముఖ్యమంత్రివర్యులు మరియు కేంద్ర మంత్రుల పర్యటన సందర్భంగా ఓబులవారిపల్లి మండలం, మంగంపేటలో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్‌ను సజావుగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు 02-07-2026 ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు క్రింది విధంగా ట్రాఫిక్ డైవర్షన్ అమలులో ఉంటుంది.

తిరుపతి నుండి కడప వైపు వెళ్లే వాహనాలు

రైల్వే కోడూరు సర్కిల్ ‌ చిట్వేలి ‌ బెస్తపల్లి ‌ రాజంపేట ఎన్టీఆర్ సర్కిల్ ‌ కడప..

కడప నుండి తిరుపతి వైపు వచ్చే వాహనాలు రాజంపేట ఎన్టీఆర్ సర్కిల్ ‌ బెస్తపల్లి ‌ చిట్వేలి ‌ రైల్వే కోడూరు ‌ తిరుపతి... పుల్లంపేట వైపు నుండి వచ్చే వాహనాలు ఓబులవారిపల్లి క్రాస్ ‌ చిన్న పూరంపాడు ‌ వైకోట మార్గం ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకోవలసి ఉంటుంది....

**ప్రజలకు విజ్ఞప్తి:-**

వాహనదారులు పై పేర్కొన్న ట్రాఫిక్ డైవర్షన్లను తప్పనిసరిగా పాటించాలి...

ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్రణాళిక చేసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి..

.ట్రాఫిక్ విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది సూచనలను తప్పనిసరిగా అనుసరించి సహకరించాలి.

అత్యవసరసేవలవాహనాలకుప్రాధాన్యతఇవ్వబడుతుంది..

ప్రజల సహకారంతో ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించడం సాధ్యమవుతుంది. అందరూ పోలీసు శాఖకు సహకరించి అసౌకర్యాన్ని నివారించుకోవాలని తిరుపతి జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# రొట్టెల పండగకు నాలుగో రోజు భక్తజన ప్రభంజనం





**- సోమవారం ఒక్కసారిగా పెరిగిన రద్దీ**

**- భక్తులతో కిక్కిరిసిన దర్గా రహదారులు**

**- సుమారు 6 లక్షల మందికి పైగా విచ్చేసిన భక్తులు**

**- ఉద్యోగం, వివాహం, సంతానం రొట్టెలకు డిమాండ్**

**- పటిష్ట ఏర్పాట్లతో భక్తుల సంతృప్తి**

**నెల్లూరు, జూన్ 29, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు మూడో రోజు భక్తులు పోటెత్తారు. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఉదయం 8 గంటల సమయానికి సుమారు 6 లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎండ బాగా వున్నప్పటికీ భక్తుల రద్దీ కొనసాగింది. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ అజిత వేజెండ్ల, మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం,కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ఉద్యోగం వివాహం సంతాన రొట్టెల కు డిమాండ్ పెరిగింది. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్ల పట్ల సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**పోలీసు కంట్రోల్ రూం సేవలు భేష్**

దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూం 24 గంటలూ అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు. భక్తులు పోగొట్టుకున్న పర్సులను అందిస్తున్నారు. దీంతో పోలీసు కంట్రోల్ రూం సేవలను అందరూ శభాష్ అని మెచ్చుకుంటున్నారు

**పారిశుద్ధ్య సిబ్బంది సేవలు భేష్**

దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదరాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ నందన్, హెల్త్ ఆఫీసర్ చైతన్య ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

**వైద్య శిబిరాలను వినియోగించుకుంటున్న భక్తులు**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన



వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్ ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం భక్తులను అంబులెన్స్ ల ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నారు. మూడురోజుల్లో సుమారు 3000 మంది పైగా భక్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత తెలిపారు.

**అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ**

స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు.

24 గంటలూ అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్





**నెల్లూరు, జూన్ 29 : జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు కేశవర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ, సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగశేఖర్ తో కలిసి డిఆర్ఓ అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేనిసమస్యనుఎందుకుపరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.పిడి ఎస్ యు.జిల్లా కార్యవర్గం డిమాండ్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 29**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక సమీకృత జిల్లా కార్యాలయంలో పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కి పిడి ఎస్ యు ప్రతినిధి బృందం సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మునగాల మహేష్ బోనగిరి మధు మాట్లాడుతూ....

జిల్లాలో 2026 - 27 నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపద్యంలో విద్యార్థుల శ్రేయస్సు మరియు విద్యా ప్రమాణాల మెరుగుదల దృష్ట్యా మీరు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాల సంపూర్ణంగా అందుబాటులో లేవు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు సమయానికి అందడం లేదు. దీని వలన విద్యార్థుల విద్యా సముపార్జన పై తీవ్ర ప్రభావం పడుతుంది.

కొన్ని పాఠశాల భవనాలకు మరమ్మతులు అవసరం ఉన్నది. మిడ్-డే మీల్ (మధ్యాహ్న భోజన పథకం) కూడా నాణ్యంగా అందించాల్సిన అవసరం ఉన్నది. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి, సంబంధింత అధికారులకు ముందస్తు



సమాచారం ఇస్తూ, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

మరోవైపు ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా విద్యా సంస్థలను నిర్వహిస్తున్నాయి. అనుమతులు లేకుండానే బ్రాంచీలు పేరుతో పాఠాలను నిర్వహిస్తున్నాయి. విద్యార్థుల నుండి అధిక ఫీజులను వివిధ పేర్లతో వసూలు చేస్తున్నాయి. యూనిఫాం , షూ, నోట్ బుక్స్ వంటి వస్తువులను పాఠశాల లోనే విక్రయిస్తున్నాయి. నిబంధనలు పాటించని విద్యా సంస్థలను గుర్తించి, వాటిపై చర్యలు తీసుకోవాలని పై సమస్యల పరిష్కారానికి మీరు సకాలంలో తగిన చర్యలు తీసుకుంటారని మరియు ప్రభుత్వ విద్యా రంగ బలోపేతం కోసం మీరు ప్రత్యేక కృషి చేయాలని లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలకు పూనుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మునగల మహేష్ బోనగిరి మధు జిల్లా కోశాధికారి భారత్ విష్ణు జిల్లా నాయకులు షబ్బీర్ సంజయ్ మండల నాయకులు పార్థు, అనిల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అపర్ణ ఆధ్వర్యంలో పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం




**జనసముద్రం న్యూస్ 28/06/2026**

ఆమడగూరు మండలం 10 గ్రామపంచాయతీలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం డాక్టర్ అపర్ణ గారి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది పల్స్ పోలియో చుక్కలు 0.5 సంవత్సరముల ఉన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని డాక్టర్ అపర్ణ మండల వ్యాప్తంగ గ్రామాల్లో వెళ్లి తిరిగి మాట్లాడి పల్స్ పోలియో చుక్కలు వేయించడం లో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమిష్టి కృషితో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అపర్ణ మండలంలోని 0-5 సంవత్సరాల పిల్లలు 2955 మందికి గాను ఈ రోజు 2889 మందికి పోలియో చుక్కలు అందించారు.

పోలియో మరియు అంగవైకల్యం రాకుండా నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఇంకా ఏవైనా పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకపోతే సమీప ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ అపర్ణ వైద్య సిబ్బంది అధికారులు తెలియజేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు అఖిలేష్ నాయక్ 11 రోజులు కార్యక్రమం సందర్భంగాఅన్నదాన కార్యక్రమం.




జనసముద్రం న్యూస్,28/06/2026

శ్రీ సత్యసాయి జిల్లా అమడుగురు మండలం గాజులపల్లి గ్రామం కూడలిలో ఉన్నటువంటి శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమమునందు మలక వారి పల్లి తాండ వాస్తవ్యులైనటువంటి కాలే నాయక్ గారు వారి కుటుంబ సభ్యులు ఆశ్రమ నందు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర కాలే నాయక్ గారి కుమారుడైనటువంటి అఖిలేష్ నాయక్ 11 రోజుల కార్యక్రమం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అఖిలేష్ నాయక్ కు ఆత్మ శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని ప్రార్థిస్తున్నామని వృద్ధుల తరపున అరుణ జ్యోతి తెలియజేశారు.

కాలే నాయక్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ముదిరాజ్ అన్నదాన సత్రంలో అదనపు గదుల నిర్మాణం కమిటీ ఏకగ్రీవ తీర్మానం

జనసముద్రంన్యూస్, జూన్ 29;





శ్రీశైలంలోని శ్రీశ్రీశ్రీ పురూరవ వంశ ముదిరాజ్ నిత్యాన్నదాన సమాజం నందు సమాజం ఉపాధ్యక్షులు పోతురాజు పెద్ద వెంకటేశ్వర్లు అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో భక్తుల సౌకర్యార్థం అదనపు గదుల నిర్మాణం, సమావేశ మందిరం, డార్మెటరీ హాలు, లాకర్ సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో ముదిరాజ్ సత్రం ఫౌండర్ మరియు జాయింట్ సెక్రెటరీ మాడెబోయిన గోపయ్య, ఛైర్మన్ గంగాధర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గడ్డం యల్లమంద, కాశిబోయిన వెంకటనారాయణ, బాలబోయిన పాపారావు, సేలం నడిపి పుల్లయ్య, రమేష్, జానకిరామయ్య, ప్రత్యేక ఆహ్వానితులు దర్గా స్వామి, ఆంజినేయులు మాడబోయిన గురు ప్రసాద్, రోశయ్య, కృష్ణ మోహన్ రాజు, రవి పాల్గొన్నారు.

# బిఎల్వో, బిఎల్ఏ లతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పరిశీలించిన కొమెర



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 29;

మాచర్ల టౌన్ లో పలు బూత్ లలో "సర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ వెరిఫికేషన్ బిఎల్వో, బిఎల్ఏ లతో పాటు క్లస్టర్-3 మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు కలిసి పాల్గొని ఆన్లైన్ సర్వే పరిశీలించటం జరిగింది.

# అన్నదాతలకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు : నవులూరి శివారెడ్డి





నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూన్ 29;

దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలకు అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడిపంటలతో రైతన్నల ఇళ్ళలో వెలుగులు నిండాలని ప్రార్థిస్తున్నాను. ప్రకృతిని పూజించే గడ్డపై పుట్టిన మనం ఆ ఆచారాల్ని, సాంప్రదాయాల్ని పాటిద్దాం అని శివారెడ్డి అన్నారు.

# గోనుగుంట్ల హవ్యాన్ష్ పుట్టినరోజు సందర్భంగా 30 మందికి భోజనం పార్శిల్స్ పంపిణీ





జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూన్ 29;

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోనే గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద గోనుగుంట్ల హవ్యాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో 30 మందికి భోజనం పార్శిల్లకు సహకరించినవారు మార్కాపురం వాస్తవ్యులు గోనుగుంట్ల నవీన్ కుమార్ ధర్మపత్ని రమ్య, మరియు కుటుంబ సభ్యులు, ఈ నారాయణ సేవా కార్యక్రమాల్లో శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, సూరే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కేశినేనిని కలిసిన సీఎల్ వెంకట్రావు



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.
సుబ్రహ్మణ్యం. జూన్.30

విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్నిని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సీఎల్ వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిశారు. కేశినేనితో ఉమ్మడి జిల్లాలో కూటమి ప్రభుత్వ అభివద్ధి పనులపై డాక్టర్ సీఎల్ ముచ్చటించారు. డాక్టర్ సీఎల్తో పాటు పాపయ్య ఉన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జూన్ 29



మహబూబాబాద్ జిల్లా లో కంబాలపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోహెన్‌బీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవునూరి రవి అధ్యక్షతన ఈరోజు కంబాలపల్లి ఉన్నత పాఠశాలలో కంబాలపల్లి పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి చొరవతో విద్యా ప్రదాత వైకుంఠవాసులు శ్రీమన్ ముదుంబై సింగచార్యులు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కంబాలపల్లి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 20000 వేల రూపాయలవిద్యాసామాగ్రినిఅందజేయడంజరిగినది.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖఅధికారి.శీలంవెంకటేశ్వర్లుసింగాచార్యుల. కుటుంబ సభ్యులు అప్పలచార్యులు, యాదగిరి చార్యులు మరియు స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మండల విద్యాశాఖ అధికారి శీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందించడం స్ఫూర్తిదాయకమని వారు కంబాలపల్లి గ్రామనికి చేస్తున్న సేవలు చాలా ఉన్నతమైనవని ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించడం వారి ఔన్నత్యాని తెలియజేస్తుందని విద్యార్థినీ విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించడం ఒక ఉన్నత ఆశయమని మరియు భవిష్యత్తులో కూడా వారి కుటుంబ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రామసహాయం శ్రీధర్ రెడ్డి రూరల్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ సింగాచార్యులు కంబాలపల్లి పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేయడంతో పాటు గ్రామానికి ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని వారి కుటుంబ సభ్యులు వారి తండ్రి యొక్క ఆశయాలను నెరవేర్చడంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందించడం జరిగిందని తండ్రి యొక్క ఆశయ సాధనకి కృషి చేస్తూ విద్యార్థులందరికీ నోట్ బుక్స్. ఎక్కాల పుస్తకాలు ఎగ్జామినేషన్ ప్యాడ్స్ విద్యార్థులకు సంబంధించిన పెన్ను పెన్సిల్ ఎరేజర్ షాప్ న్యూస్ మరియు ఇతర విద్యాసామాగ్రి అందించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులందరికీ నోట్ బుక్స్ అందించడం వారి గొప్ప మనసుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియడం జరిగింది. ముదుంబై సింగాచార్యుల కుటుంబ సభ్యులు అప్పలాచార్యులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసామాగ్రిన్ని అందించడం మా కుటుంబ సభ్యులకి చాలా సంతోషాన్ని ఇచ్చిందని భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చీరిక ఉపేందర్రెడ్డి వేణురెడ్డి ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం

శ్రీనివాసరావుతిరుపతి శిబారాణి సతీష్ కుమార్ సోమేశ్వర్ ఝాన్సీ మల్లారెడ్డి వెంకటేశ్వర్లు కృష్ణమూర్తి యుగేందర్ వీరభద్రం వెంకటేశ్వర్లు రాధిక శ్రీజ మరియు కంబాలపల్లి గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా







నెల్లూరు, జూన్ 29 : జన సముద్రం జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జులై1వతేదీనచిల్లకూరు మండలం, పొన్నపరవారి పాలెం లో పర్యటించే అవకాశం ఉంది.

ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు.

జులై 1న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా,సోమవారం చిల్లకూరు మండలం, పున్నపువారిపాలెంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, ఎస్పి అజిత వేజెండ్ల, జేసి మొగిలి వెంకటేశ్వర్లు..లతో కలసి ఏర్పాట్లపై కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,**

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు,

పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరతలేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు పటిష్ఠంగా చేపట్టాలన్నారు.

ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం**

అంతకుముందు పున్నపువారిపాలెం, ఓడూరు, రెట్టపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు నూతన సర్వీసును గూడూరునియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్ తో కలసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో అరుణ కుమారి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు నాగరాజ కుమారి, కిరణ్ కుమార్, డిపివో వసుమతి, పౌర సరఫరాల శాఖ డీఎం అర్జున రావు, డిఎస్ఓ పుల్లయ్య, డీఎస్పీ గిరిధర్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హోమియోపతి క్యాంపు నందు అన్నప్రసాద భోజనాల పంపిణీ శాశ్వత దాతలుగా బొగ్గవరపు శ్రీనివాసరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూన్ 29;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీ కొత్త రామకోటయ్య తాతగారి బాలభాను విద్యాలయం నందు ప్రతి నెల చివరి వారంలో ఉచిత హోమియోపతి మరియు మందులు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసే కారంపూడి ప్రాంత ప్రజలు లకు శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో శాశ్వతదాతలుగా బొగ్గారపు శ్రీనివాసరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి కుమారులు రామకృష్ణ ప్రసాద్, వెంకట సిద్ధార్థ మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు, బొగ్గవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉచిత హోమియోపతి మందులకు వచ్చే ప్రజలకు నారాయణ సేవలో భాగంగా అన్నప్రసాద భోజనాలు పంపిణీ చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఇటువంటి సేవా కార్యక్రమాలకు అందరూ సహాయ సహకారాలు అందించి ముందుకు నడిపించాలని కొనియాడారు, ఈ నారాయణ సేవా కార్యక్రమంలో ఉచిత హోమియోపతి నిర్వాహకులు శివానందం, అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, గణితి అమరయ్య, జనసేన రాజు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చింతల శారద, వుటుకూరి వాణి, సూరేధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, గుండా మహేశ్వరి, బచ్చు కోటేశ్వరి వెలుగూరి. అరుణ, గుండా ప్రసన్న, చింతా. రాజి తదితరులు పాల్గొన్నారు.





# కనులపండువగా వెంకన్నకు ఊంజల సేవ

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజక ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.30

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో

ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను కనులపండువగా చేపట్టారు.

అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు.





కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# అక్షర దీపాలకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి పంపిణీ.




మైలవరం, జూన్ 29
జనసముద్రం న్యూస్ ప్రతినిధి :(జి అశోక్)


ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) ఎన్టీఆర్ జిల్లా శాఖ నేతల ఆధ్వర్యంలో మైలవరం మండలం మొర్సుమల్లి ప్రభుత్వ ఎంపీయుపి పాఠశాల చిన్నారులకు సోమవారం విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. కలం యోధులు కేవలం వార్తలు రాయడానికే పరిమితం కాదని, సామాజిక స్పృహతో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనూ తమకు తామే సాటి అని నిరూపించుకున్నారు. ఆధునిక విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాథమిక స్థాయి విద్యార్థుల అవసరాలను గుర్తించి, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ మానవీయ కోణంలో అద్భుతంగా స్పందించింది. మైలవరం మండలం మొర్సుమల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న సుమారు 50 మంది నిరుపేద విద్యార్థులకు యూనియన్ ఆధ్వర్యంలో ఉచితంగా (విద్యా సామాగ్రి) నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్స్ అందజేశారు.ప్రస్తుత విద్యా విధానంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందిస్తున్నప్పటికీ, 1 నుండి 5వ తరగతి వరకు చదువుతున్న ప్రాథమిక స్థాయి విద్యార్థులు నూతన విద్యా పద్ధతులకు అలవాటు పడటానికి కొంత సమయం పడుతోంది. ఈ క్రమంలో వారు నోట్ పుస్తకాల కోసం పడుతున్న ఇబ్బందులను వారి తల్లిదండ్రుల ద్వారా ఏపీ క్యూ డబ్ల్యుజె యూనియన్ ప్రతినిధులు తెలుసుకున్నారు. దీనిపై తక్షణమే స్పందించిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పాఠశాలను సందర్శించింది. విద్యార్థుల తరగతులు, వారి అవసరాలను బట్టి పలకలు, బలపాలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్ప్‌నర్లను చిన్నారులకు సాదరంగా అందజేశారు. చేతికి విద్యా సామాగ్రి అందడంతో ఆ చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు మాట్లాడుతూ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అందించే ఈ సహాయం ఇక్కడితో ఆగిపోదని,భవిష్యత్తులోనూనిరంతరంకొనసాగిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో విద్యా సామాగ్రి అవసరమున్న మరిన్ని ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి, అక్కడ కూడా విద్యార్థులకు ఉచితంగా వస్తువులను పంపిణీ చేయడానికి సొంత నిధులతో తాము సిద్ధంగా ఉన్నామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

పోటీ ప్రపంచంలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు స్కూళ్ల బాట పట్టడం కంటే, అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఆహ్లాదకరమైన విద్య అందుతుందన్నారు. మెరుగైన ప్రతిభ కనబరిచే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండటంతో పాటు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక పర్యవేక్షణలో ఉన్నత విద్యకు పూర్తి సహకారం లభిస్తుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ విద్యార్థుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని, ఇటీవల ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందిన ఆర్థిక సాయం విషయాన్ని ఈ సందర్భంగా వెంకట్రావుతో పాటు ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ చండీ నాగ ప్రసాద్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి ఎల్ బాలు మాట్లాడుతూ పాత్రికేయుల సామాజిక సేవా దృక్పథాన్ని, భవిష్యత్తు కార్యాచరణను మనస్ఫూర్తిగా అభినందించారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషి, నాణ్యమైన బోధన వలనే నేడు మొర్సుమల్లి ప్రభుత్వ పాఠశాల గ్రామంలోని ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లను మించిఅడ్మిషన్లుసాధించిందనిఎంఈఓ కితాబిచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వరప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల యూనియన్ చేసిన ఈ సేవా కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యా రంగానికి మరియు విద్యార్థులకు అండగా నిలుస్తూ, భవిష్యత్తులోనూ మరిన్ని పాఠశాలలకు సాయాన్ని విస్తరిస్తామని ప్రకటించిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావును ఎంఈఓ బాలు, ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ మరియు పాఠశాల సిబ్బంది దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యక్రమం అనంతరం మండల విద్యాశాఖాధికారితో కలిసి జర్నలిస్టుల బృందం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. వంటశాల పరిశుభ్రతను, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న భోజన వసతి పట్ల విద్యార్థులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యులు, జర్నలిస్ట్ మిత్రులు కే.ఎన్.వీ.డీ ప్రసాద్, వజ్రం, ఎండీ అక్బర్, అక్బర్ అహ్మద్, డేవిడ్, ప్రకాష్, శ్రీనివాస్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తజనం..







జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జూన్.30.

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తుల పోటెత్తారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు.

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్ధ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటి కనీస వసతుల్ని నిర్వాహకులు బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు ఏర్పాటు చేశారు.

# రొట్టెల పండుగలో ఆయుష్ శాఖ ప్రత్యేక వైద్య సేవలు





నెల్లూరు, జూన్ 29: జనసముద్రం జిల్లా ప్రతినిధి

జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరం రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది. రొట్టెల పండుగ సందర్భంగా ఆయుష్, యునాని, హోమియోపతి వైద్య సేవలను ప్రత్యేక స్టాల్ ద్వారా అందిస్తున్నారు.

ఈ నెల 26వ తేదీన రొట్టెల పండుగ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిరోజూ సుమారు వెయ్యి మందికి పైగా భక్తులకు ఉచితంగా వైద్య సేవలు, మందులు అందజేస్తున్నారు.

సుదూర ప్రాంతాలు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు కడుపునొప్పి, అజీర్తి, జ్వరం, ఒళ్లు నొప్పులు, తల తిరగడం వంటి సాధారణ ఆరోగ్య సమస్యలకు తక్షణ చికిత్స అందించి ఉపశమనం కలిగిస్తున్నారు.

ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్లు సరళ హెబ్సిబా, ముదిగొండ శ్రీనివాసరాజు, జ్ఞాన ప్రసూన, వినోద్ బాబు, సుధారాణి, జాకీరుద్దీన్, హరిత, అబ్దుల్ రజాక్, కోమలి తదితరులు సేవలందిస్తూ భక్తుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారు.

రొట్టెల పండుగ ముగిసే వరకు ఈ వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగనున్నట్లు జిల్లా ఆయుష్ శాఖ అధికారులు తెలిపారు.

# కుటీర పరిశ్రమల స్థాపనలో పేదలకు మెయిల్ క్రిష్ణారెడ్డి చేయూత.








జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.30

మండలంలోని కుటీర పరిశ్రమల స్థాపనలో పేదలకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ఆర్థిక చేయూతను అందిస్తున్నారని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు మండలం కట్టవాని చెరువు గ్రామంలో ఒక బంగారు కుటుంబానికి వ్యాపార రీత్యా గిల్టు నగలు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి జీవనోపాధి కలిపించారు. ఈ కుటీర పరిశ్రమను సోమవారం ఎంపీడీఓ ఇమ్రాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. మెయిల్ కంపెనీ వారు పీ4 కింద నిర్వహించే ప్రతి ఒక్క కార్యక్రమం కూడా ఎన్నో కుటుంబాలకు ఉపాధిని అందజేస్తుందని ఇమ్రాన్ కొనియాడారు. అలాగే గుడ్లవల్లేరుకు చెందిన కోన దుర్గా నాగవేణి కుటుంబానికి రూ.52వేల ఆర్థిక సాయం అందించి కిరణా షాప్ వ్యాపారాన్ని నెలకొల్పి జీవనోపాధిని కల్పించారు. పేద కుటుంబాలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్ది...కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారు. ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల నుండి నరసరావుపేట కు ఎక్స్ప్రెస్ బస్ సర్వీసు ను ఏపీ ఎస్ఆర్టీసీ ఏర్పాటు చేయాలి : కుక్కమూడి ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 29;

మాచర్ల నుండి పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కు నూతనంగా ఏపీఎస్ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు ను ఏర్పాటు చేయించాలని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్

డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మరియు దళిత ప్రజా సంఘాల నాయకులు సోమవారం

మాచర్ల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వై.రంగారావు కు

అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. నరసరావుపేట పల్నాడు జిల్లా కేంద్రంగా ఏర్పడి 5 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటివరకు మాచర్ల నుండి జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు ఎక్స్ప్రెస్ బస్సులు ఏర్పాటు చేయలేదని ఆర్డినరీ బస్సులనే నడుపుతున్నారని, దీనివల్ల వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయాలలో పనుల నిమిత్తం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటకు వెళ్లడానికి ప్రజలు, ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రధానంగా ప్రతి సోమవారం

పల్నాడు జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల నందు జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వెళ్లాలంటే సకాలంలో బస్సులు అందక ఆలస్యమై అర్జీదారులు చేరుకోవలసిన గమ్యస్థానానికి టైం కు చేరుకోలేక పోతున్నారని ,కొన్ని సందర్భాలలో నిరాశకు గురికావడం జరుగుతుందని, బస్సుల కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని ముఖ్యంగా ఉచిత బస్సులు ఏర్పాటైన దగ్గర నుండి బాగా రద్దీగా ఉందని,

దీనివల్ల వివిధ రకాల సమస్యల మీద పనుల మీద పల్నాడు జిల్లా కేంద్రానికి వెళ్లే అర్జీదారులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని వెంటనే పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు మాచర్ల నుండి నూతనంగా ఎక్స్ప్రెస్ బస్సు ను

ప్రజల సౌకర్యార్థమై ఏర్పాటు చేయించాలని కోరారు.

ఈ సమస్యపై సీనియర్ అసిస్టెంట్ సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులకు అర్జీని పంపించి సమస్య పరిష్కరించేలా చూస్తానని తెలియజేశారు. అర్జీని అందజేసిన వారిలో దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి,ఎంసిపిఐయు దుర్గి మండల కార్యదర్శి ఎలకపాటి ఆనందరావు,,సీనియర్ దళిత నాయకులు ఆరమల్ల ఇశ్రాయేలు తదితరులు ఉన్నారు.

# అనంతగిరి మండల సమస్యలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు దృష్టికి తీసుకెళ్లిన జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి

అనంతగిరి జనసముద్రం న్యూస్ జూన్ 30

అనంతగిరి: జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎమ్మెల్సీ శ్రీ కొణిదెల నాగబాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి అనంతగిరి మండలంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి వివరించారు.

ఈ సందర్భంగా మండలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, భూ ఆక్రమణలు, 1/70 చట్టం అమలులో ఉన్న ఇబ్బందులు, మైనింగ్ కార్యకలాపాల వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల జీవనాధారంపై పడుతున్న ప్రభావాన్ని నాగబాబు గారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆదివాసుల భూములను పరిరక్షించేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని, ప్రజల హక్కులకు భంగం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.



అదేవిధంగా అనంతగిరి మండలంలో రహదారులు, తాగునీటి సమస్యలు, విద్య, వైద్య సేవల మెరుగుదల, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై కూడా సమగ్రంగా వివరించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

చిట్టం మురళి వినతిని శ్రద్ధగా ఆలకించిన శ్రీ కొణిదెల నాగబాబు గారు, అనంతగిరి మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ అధిష్ఠానం మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, భూ సమస్యల పరిష్కారం, అక్రమ మైనింగ్ నియంత్రణ వంటి అంశాలపై జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, గిరిజనుల హక్కులను కాపాడేందుకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా శాశ్వత పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అనంతగిరి మండల అభివృద్ధికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం ,జూన్ 30,2026

## ఆదివారం జరిగిన జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశం




**జనసముద్రంన్యూస్, జూన్ 29;**

ఆదివారం జరిగిన జనసేన పార్టీ కార్యాచరణ సమావేశం లో నర్సరావుపేట పార్లమెంటు పరిశీలకుడిగా బాలినేని శ్రీనివాసరెడ్డి ని నియమించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు, ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి నిర్మాణ సారధుల సమాచార సేకరణ కార్యక్రమం పై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామ స్థాయి నుంచి మరింత పటిష్టం చేయడం, ప్రతి నిర్మాణ సారథి బాధ్యతాయుతంగా పని చేయటం, సమాచార సేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయటం వంటి అనేక అంశాలపై దిశానిర్దేశం చేశారు. నర్సరావుపేట పార్లమెంటు పరిధిలో ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలని సూచించారు.

## ఆరోగ్యశాఖ అధికారుల తనిఖీలు

**మొగల్తూరు జూన్ 29 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**





పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో శ్రీ పెనుమత్స రంగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం విజయవాడ ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ నిర్మల గ్లోరీ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో 51 89 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం 37 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా సకాలంలో సిబ్బందికి పనిచేయించి లక్ష్యం నూరు శాతం పూర్తి చేసేందుకు కృషి చేసిన డాక్టర్ కందులపాటి లక్ష్మీపార్వతి, డాక్టర్ హెన్నా లను డైరెక్టర్ గ్లోరీ అభినందించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పశ్చిమగోదావరి జిల్లా ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమం కొరకు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఆమె అకస్మిక తనిఖీ చేసి అక్కడ విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని పలు ప్రశ్నలు వేసి సమాధానాన్ని రాబట్టారు. ముత్యాలపల్లి గ్రామంలో ఏఎన్ఎం తులసమ్మ పర్యవేక్షణలో నిర్వహించిన ఇంటింటా పల్స్ పోలియో సర్వే పనులను డైరెక్టర్ నిర్మల గ్రోరి ఇంటింటా తిరిగి కుటుంబ సభ్యులను అడిగి సర్వేపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ముత్యాలపల్లి ఏఎన్ఎం సిహెచ్ తులసమ్మ పని తీరు పట్ల ప్రశంసించారు. డైరెక్టర్ నిర్మల గ్లోరీ వెంట మొగల్తూరు శ్రీ పెనుమత్స రంగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉన్నారు.

## కుల,మతాలకు అతీతంగా వాసవి క్లబ్ సేవలు




**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, జూన్ 29;**

విద్య ,సేవ ,సామాజిక బాధ్యతల సమ్మేళనమే డాన్ టు డస్క్ కార్యక్రమం అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ తెల్ల జవహర్ బాబు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనుమోల శేషగిరిరావు అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ తలపెట్టిన ఉదయాస్తమాన సేవ కార్యక్రమానికి జవహర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక వాసవి వయో వృద్ధాశ్రమంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కుల మతాలకు అతీతంగా వాసవి క్లబ్ సేవలు అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో సేవాసేవ సంస్థలు ఉన్నాయని వాటిలో వాసవి క్లబ్ ముందంజలో ఉందన్నారు.

డాన్ టు డెస్క్ కార్యక్రమం సేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిందన్నారు. స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నుండి సేవా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో రక్త దాతల పేర్లు గల వాల్ పోస్టర్లను, అంబేద్కర్ సెంటర్లో ఎమర్జెన్సీ ఫోన్ నెంబర్లు గల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. పలు వృద్ధాశ్రమాల్లో మెడికల్ కిట్లు, గోశాలలో గోవులకు పచ్చిగడ్డి దాన, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మెరిట్ విద్యార్థులను సత్కరించారు. పలు ప్రదేశాల్లో సిమెంట్ బల్లాలను ఏర్పాటు, మొక్కల సంరక్షణ కొరకు ట్రీ గాడ్స్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎమర్జెన్సీ కాంటాక్ట్ నంబర్ల పోస్టర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందజేశారు. రక్తదాతల అవగాహన కోసం బ్లడ్ డోనర్స్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ మేడం నాగేశ్వరావు, రీజియన్ ఛైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, జోనల్ ఛైర్మన్ కాసుల ప్రసాదరావు, మాచర్ల, పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల, దుర్గి, మొర్జంపాడు వాసవి క్లబ్ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, వాసవియన్లు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మాతంగి పీఠం ప్రధమ వార్షికోత్సవ వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 29**



లక్కిరెడ్డిపల్లె ,దేవర చెరువు సమీపంలో వెలసిన శ్రీశ్రీ మాతంగి పీఠం యొక్క ప్రధమ వార్షికోత్సవ వేడుకలను పురకారించుకొని సోమవారం. పీఠంలో నీ సేవకులకు, వారి సేవలను పురస్కరించుకొని. వారికి పీఠాధిపతి శ్రీశ్రీ మాతంగ నందగిరి స్వామి ఆశీస్సులతో వారికి నూతనవస్త్రాలను బహుకరించారు.

అనంతరం శాంతి హోమం నిర్వహించి, వచ్చిన భక్తాదులకు, అన్న ప్రసాద వితరణ చేశారు.. ఈ కార్యక్రమంలో భక్తాదులు విరివిగా పాల్గొన్నారు

## సబ్సిడీ విత్తనకాయలను రైతులు సద్వినియోగం చేసుకోండి మదన్ మోహన్, షఫీ నాయక్




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 29**

ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండీ షపినాయక్ మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ పేర్కొన్నారు సోమవారం తిన్నేపాడు పంచాయతీలోని పర్వత రెడ్డి గారి పల్లెలో రైతులకు విత్తన కాయలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1900 క్వింటాళ్లు వేరుశెనగ విత్తన కాయలు మండలాలకు వచ్చాయని ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు వెలిగల్లు ప్రాజెక్టు కుడికాలకు నీరు అందించడం వలన ప్రతి బోరుబావిలో నీరు పుష్కలంగా ఉన్నాయని రైతులు పంటలు సాగు చేసుకోవచ్చన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సింగల్ బి అధ్యక్షుడు లక్ష్మి రాజు ఓబులేసు పకీరయ్య తదితరులు పాల్గొన్నారు

## సోమశిల వెనుక జలాలలో చేపలు పట్టు వారి పిల్లలకు పోలియో చుక్కలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 29:**




పల్స్ పోలియో రెండవరోజైన సోమవారం సోమశిల వెనకజలాల కొండలమీద చేపలు పట్టుకొని జీవిస్తున్న వారి 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఒంటిమిట్ట ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ భావన,డాక్టర్ అరుణకుమారి ల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మరపడవలో వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరిగింది. సాహసోపేతంగా పడవలో వెళ్లి చేపలు పట్టుకుని వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ప్రశంసనీయం. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ వెంకటసుబ్బమ్మ,సూపర్వైజర్లు భాస్కర్ రెడ్డి,సుజాత, ఏఎన్ఎం శశికళ పాల్గొనడం జరిగింది. మరపడవ పంపించి తమ సహాయ సహకారాలను అందించిన కొండూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సావిత్రి కి, ఒంటిమిట్ట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బ్రహ్మయ్య కి,మరపడవ డ్రైవర్ శ్రీ రాములు కు, సహాయకుడు సురేష్ కు డాక్టర్ భావన కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## ముస్లిం స్మశాన వాటికను కొనసాగించాలి పెద్ద యాచవరం సమస్యలపై కలెక్టర్‌కు వినతి






**మార్కాపురం, జూన్ 29 (జనసముద్రం న్యూస్)**

పెద్ద యాచవరం గ్రామంలోని మూడు శతాబ్దాలుగా ఉన్న ముస్లిం స్మశాన వాటికను యథావిధిగా కొనసాగించడంతో పాటు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సుమారు 40 ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నాయని, తరతరాలుగా మృతదేహాలను అదే స్మశాన వాటికలో ఖననం చేస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే రెండు వీధుల్లో తాగునీటి కొళాయిలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మార్కాపురం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, నాయకులు షేక్ మహబూబ్ సుభాని, గ్రామ పెద్దలు దూదేకుల పెద్ద మౌలాలి, దూదేకుల గాలింసాహెబ్, దూదేకుల హుస్సేన్, దూదేకుల ఖాసిం వలి, డి. గోపివలి, డి. మీరావలి, డి. రెండవ హుస్సేన్, డి. నాగూర్ మీరావలి, చిన్న హుస్సేన్, డి. చిన్న సుభాన్, డి. పెద్ద మౌలాలి, డి. నాగూర్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ కుటుంబానికి 60 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మండవ చారిటబుల్ ట్రస్ట్

**జనసముద్రంన్యూస్, జూన్ 29**
**దుర్గి : పల్నాడు జిల్లా ప్రతినిధి**



దుర్గి మండల పరిధిలోని ముటుకూరు గ్రామం ఎస్సీ మాదిగ కాలనీలోని మాచర్ల మైఖేల్ కుమారుడు మాచర్ల సురేష్ రెండు నెలల క్రితం హార్ట్ ఎటాక్ తో మరణించడంతో వారి కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. అలాగే వారి కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి గమనించిన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండల రవి కి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి ముటుకూరు గ్రామం చేరుకొని మాచర్ల మైఖేల్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యుల హృదయాల్లో మానోధైర్యాన్ని నింపి వారి కుటుంబానికి మండవా చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపి సురేష్ కుమార్తెకు 35వేల రూపాయల చెక్కును కుమారుడికి 35 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

తదనంతరం మండవ రవి మాట్లాడుతూ చిన్న వయసులో తండ్రిని కోల్పోయిన బాధను అధిగమించి చదువుపై దృష్టి సారించి జీవితంలో గొప్పగాఎదిగేందుకు కృషి చేయాలని తెలియజేశారు. అలాగే చదువుకోవడానికి అవసరమైన డబ్బును మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం ద్వారా నేరుగా తమ కుటుంబానికి అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ మాదిగ కాలనీ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కొయ్యూరు మండల జనసేనలో పదవుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం ఆసక్తి గల జనసైనికులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు

**జిల్లా ఇంచార్జి, జనసముద్రం న్యూస్, తేది జూన్ 29**



అల్లూరి జిల్లా కొయ్యురు జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ రాష్ట్ర నాయకత్వం చేపట్టిన నిర్మాణ సారధుల సమాచార సేకరణ కార్యక్రమంలో భాగంగా కొయ్యూరు మండలానికి చెందిన సమాచార సేకరణ కమిటీ సభ్యులు సెగ్గే భావన సాయి జయంతి,

చిప్పల సత్తిబాబు (సిద్దూ) సోమవారం అరకు పార్లమెంటరీ పరిశీలకులు, ఎమ్మెల్సీ కె. నాగబాబుని అరకులో కలిసి మండల స్థాయి పార్టీ నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంగళవారం (30-06-2026) కొయ్యూరు మండలానికి చెందిన జనసైనికులు, ఉద్యమి సాధక్ సభ్యులు, ప్రస్తుతం పార్టీకి సేవలందిస్తున్న నాయకులు, అలాగే మండల అధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి, మండల కార్యదర్శి, ఉపాధ్యక్షులు, ఆర్గనైజర్లు, సోషల్ మీడియా విభాగం తదితర వివిధ మండల స్థాయి పదవులను ఆశిస్తున్న వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పార్టీ సిద్ధాంతాలపై అవగాహనతో పాటు సామాజిక సమస్యలపై పనిచేసే ఆసక్తి, సేవాభావం కలిగిన వారికిఈప్రక్రియ ద్వారా అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు పాడేరు వెళ్లి తాము ఏ పదవిని ఆశిస్తున్నారో, జనసేన పార్టీ అభివృద్ధికి ఏ విధంగా సేవలందించగలరో వివరాలతో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సమాచార సేకరణ కమిటీ సభ్యులు భావన సాయిజయంతి 9347741450, చిప్పల సత్తిబాబు (సిద్దూ) 8500086591 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## గ్రామస్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేద్దాం జనసేన పార్టీ రాయచోటి నియోజకవర్గ ఇంచార్జ్ పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి

**రాయచోటి జన సముద్రం న్యూస్,జూన్ 29**



గ్రామ స్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేద్దామని జనసేన పార్టీ రాయచోటి నియోజకవర్గం నేత పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాయచోటి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జనసేన పార్టీ రాయచోటి నియోజకవర్గ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులో భాగంగా రాజంపేట పార్లమెంట్ పరిధిలో జనసేన పార్టీ తరపున శ్రీనివాసరావు విచ్చేసి అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగానే సోమవారం రాయచోటి నియోజకవర్గం పరిధిలోని జనసేన నాయకులకు,కార్యకర్తలకు,వీర మహిళలకు పార్టీ నిర్మాణ సారథ్యం గురించి దిశా నిర్దేశం చేశారు.

ఈక్రమంలోనే రాయచోటి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల్లో జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి పని చేసిన నాయకులు కార్యకర్తలు,మధ్యలో పార్టీలో చేరి కష్టపడుతున్న వారు నియోజవర్గ స్థాయి జనసేన పార్టీ కార్యాలయంలో సంప్రదించి జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ స్థాయి,మండల స్థాయి,నియోజకవర్గ,పార్లమెంట్ స్థాయిలలో పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ పదవులు కావాలని ఆసక్తి కలిగిన జనసేన పార్టీ నేతలు,కార్యకర్తలు రాజంపేట జనసేనపార్టీ పార్లమెంట్ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు నిమ్మనపల్లి పవన్ కుమార్, బుడ్డా నాగభూషణం,పద్మావతి,కొండ,వేల్పుల వీరేంద్ర,రెడ్డి ప్రసాద్ నాయుడు,సంజీవ, వెంకటేష్,బుల్లెట్ విజయ్,నరసింహులు, బాలాజీ,నాగేంద్ర తదితర,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొయ్యూరు వారపు సంతలో గిరిజనులకు పోలీసుల విస్తృత అవగాహన

జిల్లా ఇంచార్జి, జనసముద్రం న్యూస్.తేది జూన్ 29



అల్లూరి జిల్లా కొయ్యూరు వారపు సంతకు మారుమూల గిరిజన గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలకు కొయ్యూరు పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సి ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది ప్రజలకు సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలన, వర్షాకాల జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, సోషల్ మీడియా సందేశాలు, నకిలీ ఉద్యోగాలు, రుణాలు, పెట్టుబడులు, బహుమతుల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, యూపీఐ పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.

మహిళలు, బాలికలపై వేధింపులు, గృహహింస, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.

గంజాయి సాగు, రవాణా, విక్రయం, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని హెచ్చరిస్తూ, అలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహించే వాగులు, వంకలు దాటరాదని, తెగిపోయిన విద్యుత్ తీగల వద్దకు వెళ్లవద్దని, పిల్లలను నీటి ప్రాంతాలకు ఒంటరిగా పంపవద్దని సూచించారు.

గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని సీఐ పేర్కొన్నారు.

కార్యక్రమంలో గిరిజనులు, వ్యాపారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.

## ఆలయ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు.
## స్పష్టం చేసిన ఈవో త్రినాధరావు.



ద్వారకాతిరుమల ఆలయ ఈవో వి త్రినాధరావు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
జూన్ 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పవిత్రతను కాపాడటంలో రాజీ పడేది లేదని, ఆలయ నిబంధనలను అతిక్రమించే ఎవరినైనా కఠినంగా శిక్షిస్తామని ఆలయ ఈవో వి త్రినాధరావు స్పష్టం చేశారు. ఆలయ గర్భాలయంలోకి అనుమతి లేకపోయినా సెల్ఫోను తీసుకెళ్లి, స్వామివారి మూలవిరాట్‌ను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన యూట్యూబర్ వ్యవహారంపై ఆయన సీరియస్‌గా స్పందించారు.భద్రతా పరమైన వైఫల్యాలను తీవ్రంగా పరిగణించిన ఈవో,



గర్భాలయం వద్ద డ్యూటీలో ఉన్న ఇద్దరు సెక్యూరిటీ గార్డులను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, పర్యవేక్షణలో లోపాలు ఉన్నాయని భావించి, సంబంధిత ఏఈఓ , సూపరింటెండెంట్ మరియు సెక్యూరిటీ సీఎస్ఓ లకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి సంజాయిషీ కోరారు.ఆలయ నిబంధనలను ఉల్లంఘించి, భక్తుల మనోభావాలను కించపరిచేలా వ్యవహరించిన యూట్యూబర్‌పై తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఈవో తెలిపారు. ఇటువంటి పనులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరుగుతోందని, విచారణ అనంతరం బాధ్యులపై మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆలయ భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని, భక్తులు కూడా ఆలయ నిబంధనలను పాటిస్తూ సహకరించాలని ఈవో కోరారు.

# ద్వారకాతిరుమల కుంకుళ్ళమ్మ ఆలయంలో ఘనంగా సహస్రదీపాలంకరణ.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
జూన్ 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.





ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించిన 'సహస్రదీపాలంకరణ' కార్యక్రమం భక్తులకు కన్నుల విందుగా నిలిచింది. సాయంత్రం వేళ అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని దీపాలతో అలంకరించారు.

దీపాల వెలుగుల్లో అమ్మవారు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, సహస్ర నామార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఆలయం అంతా దీప కాంతులతో, భక్తి గీతాలతో మారుమోగిపోయింది.పౌర్ణమి పర్వదినం కావడంతో తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# చిట్టెంపాడులో 90 శాతం సబ్సిడీతో వరి విత్తనాల పంపిణీ



జిల్లా ఇంచార్జి, జనసముద్రం న్యూస్.తేది జూన్ 29

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చిట్టెంపాడు రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వరి విత్తనాలను 90 శాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు, పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో చిట్టెంపాడు, పెదగదబపాలెం పంచాయతీల రైతులకు విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు బండెని సన్యాసిరావు, డౌనూరు ఎంపీటీసీ బిడిజనా అప్పారావులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ఈ-పంట నమోదు ఆధారంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా అర్హులైన రైతులకు పారదర్శకంగా విత్తనాలు పంపిణీ చేస్తోందని, అవినీతికి తావులేకుండా ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేమాని నూకాలమ్మ, కూటమి నాయకులు స్వామి నాయుడు, గుమ్మా పెద కొండలరావు, కయ్యం నాగేశ్వరరావు, వారా కొండలరావు, ధారబాబు, రమణబాబు, అప్పన్నబాబు, యాసలపు లక్ష్మి, వైసీపీ నాయకులు నీలాపు సూరిబాబు, ఆర్టీఐ సభ్యులు పెట్ల గాంధీ, ఉల్లి రాంమూర్తి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# దిన్నేపాటి రామాంజనేయులు ని పరామర్శించిన యనమల మదన్మోహన్





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 29

లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నేపాడు గ్రామం కృష్ణాపురానికి చెందిన టిడిపి కార్యకర్త దిన్నేపాటి రామాంజనేయులు ను ప్రమర్శించిన లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్మోహన్.గత కొన్ని రోజుల క్రితం ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకొని వారిని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన మదన్మోహన్

ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# దుద్దుకూరులో అట్టహాసంగా ముగిసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-1.
# విజేతలకు లక్ష రూపాయల నగదు బహుమతి అందజేత.




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
జూన్ 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.

గోపాలపురం నియోజకవర్గం, దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-1 పోటీలు ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. మే 13న స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలు, నెలరోజుల పాటు క్రీడాకారుల్లో నూతనోత్తేజాన్ని నింపాయి.ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ధవలేశ్వరం, దుద్దుకూరు జట్లు తలపడ్డాయి. హోరాహోరీగా సాగిన ఈ పోరులో దుద్దుకూరు జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది.పోటీల ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాజమండ్రి పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ముళ్ళపూడి దొరరాజు చౌదరి, విజేతగా నిలిచిన దుద్దుకూరు జట్టుకు లక్ష రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ నగదు బహుమతిని తన తండ్రి, గోపాలపురం మాజీ ఏఎంసీ చైర్మన్ కీర్తిశేషులు ముళ్లపూడి వెంకట్రావు గారి జ్ఞాపకార్థం ఆయన అందించారు.

ఈ సందర్భంగా ముళ్ళపూడి దొరరాజు చౌదరి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని, ఇవి యువతలో క్రీడా స్ఫూర్తిని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే క్రమం తప్పకుండా ఈ టోర్నమెంట్లను నిర్వహిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫోక్సో కేసులో ఒకరి అరెస్ట్,

జన సముద్రం న్యూస్ జూన్ 27, మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ప్రేమ పేరుతో భీమారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన, మైనర్ బాలికను, శారీరకంగా, వాడుకొని, మోసం చేసిన కేసులో భీమారం మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన తాటిపల్లి సిద్ధార్థ, వయస్సు (19) సంవత్సరాలు, అనే యువకుని పై, మైనర్ యువతి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, తెలిపారు







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram